జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 89 | హైదరాబాద్, జనవరి 23 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

## సోషలిజం ద్వారా ఎలా బతకాలో..
# క్యూబా ప్రజలు నిరూపించారు: అలైదా గువేరా




హైదరాబాద్ : చే గువేరాను కేవలం టీ షర్ట్స్, ఫోటోలలో మాత్రమే కాకుండా ఆయన ఆశయాలు, ఆదర్శాలను ముందుకు తీసుకువెళ్లాలని చే గువేరా కుమార్తె అలైదా గువేరా పిలుపునిచ్చారు. 'క్యూబా సోషలిస్టు దేశం. నేను తెల్లగా ఉన్నా నల్లవాళ్ల భావాలు నాలో ఉంటాయి. నా పట్ల మీరు చూపిన ఆదరణ చాలా బాగుంది. ఇతరులను ఇబ్బంది పెట్టడం నాకు నచ్చదు. అవతలి వాళ్లకు అవసరం అయ్యే వ్యక్తులుగా మారినప్పుడే మన సత్తా ఎంటో తెలుస్తుంది. నేను క్యూబా సాధారణ మహిళను. నేను ప్రత్యేకం కాదు. మనం అందర్నీ సమానత్వంతో చూడాలి. చేగువేరా చేసిన విప్లవాన్ని మనం ఆచరించాలి. చేగువేరా బాటలో నడవాలి' అని వ్యాఖ్యానించారు. ప్రపంచ విప్లవ యోధుడు చే గువేరాకు రాష్ట్ర ప్రభుత్వం సంఘీభావం ప్రకటించింది. హైదరాబాద్ రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన క్యూబా సంఘీభావ సభకు చే గువేరా కుమార్తె అలైదా గువేరా, మనవరాలు ఎస్తిఫినా గువేరా హాజరయ్యారు. వారికి వామపక్షనేతలు ఘన స్వాగతం పలికారు. తన చిన్న వయస్సులోనే తమ తండ్రి చే గువేరా క్యూబా నుండి వెళ్లిపోయారని అలైదా గువేరా తెలిపారు. తమ తండ్రి చే గువేరా పరిపూర్ణమైన కమ్యూనిస్టు నేత అని చెప్పారు. క్యూబాలో ఉన్నప్పుడు చే గువేరా 16 గంటలు పని చేసేవారని గుర్తు చేశారు. క్యూబాలో వాలంటరీ వర్క్ ను చే గువేరా కనిపెట్టారని, సమాజం కోసమే వాలంటరీ వర్క్ ప్రారంభించారని అన్నారు. ఒక వ్యక్తి ఎవరు..? వారు ఏ రంగులో ఉన్నారు..? వారి మతం ఏంటనే విషయాలు ముఖ్యం కావన్నారు. సమాజంలో ఐక్యత అనేది మార్పును సూచిస్తుందని చెప్పారు. క్యూబా లాంటి చిన్న దేశం అమెరికా లాంటి పెద్ద దేశంతో పోరాటం చేస్తోందన్నారు. క్యూబా ఎవరి కంటే తక్కువ కాదు.. ఎక్కువ కూడా కాదు అని వ్యాఖ్యానించారు. క్యూబా ప్రజల శక్తి ముందు ఏ శక్తి తక్కువ కాదన్నారు. సోషలిజం ద్వారా ఎలా బతకాలో క్యూబా ప్రజలు నిరూపించారన్నారు. **(మిగతా 2లో..)**

# పార్స్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణపై అవగాహన సదస్సు...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి) :బహుజన రాజ్యాధికారం లక్ష్యంగా పది లక్షల మంది బహుజనుల సంతకాల సేకరణ కోసం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అవగాహనా సదస్సును విజయవాడ లోని డాక్టర్ చందు ఆఫీసు లో నిర్వహించింది. ఈ అవగాహన సదస్సు ఆదివారం స్టేట్ కోఆర్డినేటర్ మమ్మీ అప్పారావు అధ్యక్షతన ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్య రావు IRS vrs పాల్గొన్నారు. మొదటగా స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు విచ్చేసిన పెద్దలు అడ్వైజరీ కమిటీ చైర్మన్ ప్రముఖ విజయ నర్సింగ్ విద్యాసంస్థల అధినేత తట్టి అర్జున్ రావు మరియు సభ్యులను ముఖ్య అతిథులు, గౌరవ అతిథులను సభకు పరిచయం చేసి. ఈ సభను ఏర్పాటు చేయడానికి సహాయ సహకారాలు అందించిన డాక్టర్ కందుల చందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం సభలో మాట్లాడిన గుంజి నరసింహారావు కందుల చందు చందును అభినందించారు .అనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి మొదలుపెట్టిన నాటి నుండి ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల గుర్చి పార్స్ ఆధ్వర్యంలో రెండుసార్లు ఏర్పాటు చేసిన మాక్ అసెంబ్లీ విషయాలను తెలియజేశారు . నరసింహారావు మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలాన్ని మీడియా పాత్రను ప్రముఖంగా గుర్తించి ప్రతి ఒక్క కార్యక్రమం లకు చేరువయ్యేలా మీడియా వ్యవస్థను తయారు చేశారని అని కొనియాడారు. సంతకాల సేకరణ ఉద్యమంలో భాగంగా యువత ముందుకు వచ్చేలా చందులాటి యువకులు తోటి యువతను ప్రోత్సహించి పని చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు . అనంతరం మాట్లాడిన స్టేట్ కోఆర్డినేటర్ కటికల రవికుమార్ కొన్ని కొన్ని ప్రాంతాలలో సంతకాల సేకరణ నత్తనడకన ఉందని ఇక నుంచైనా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని రాష్ట్రంలోని అన్ని సంఘాల సభ్యులకు విజ్ఞప్తి చేశారు.





**అనంతరం పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కె శివభాగ్యరావు మాట్లాడుతూ..**

ఆశయ సాధనలో ఎవరికి వారు నిర్ణయించిన ప్రకారం పూర్తి చేస్తే కార్యక్రమాలు అనుకున్న సమయానికి పూర్తి చేయవచ్చు అని ఆ విధంగా రాబోవు కాలంలో మనం తలపెట్టిన యజ్ఞం పూర్తవుతుందని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి అనుబంధ సంఘాల సభ్యులు అలాంటి నియమ నిబంధనలు పాటిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేయాలి అని అన్నారు. సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నియమ నిబంధనలకు ఆశయాలకు ఆకర్షితుడై చేరిన డాక్టర్ కందుల చందును ప్రత్యేకంగా అభినందించారు.తలపెట్టిన సంతకాల సేకరణ మార్చి నెలాఖరు వరకు పూర్తిచేశాలా ప్రతి ఒక్కరూ తమ శక్తి యుక్తులను ఉపయోగించాలన్నారు. అనుబంధ కమిటీలలో సభ్యులను చేర్పించడం సంతకాల సేకరణ పార్స్ ఆశయాలను గ్రామస్థాయి నుండి బహుజన ప్రజలకు కల్పించడం ప్రతి అవగాహన కార్యక్రమాన్ని మాస్టర్ కి టీవీ, ప్రజాపాలన దినపత్రిక అనుబంధంగా ముందుకు వెళ్లగలిగితే అతి తక్కువ కాలంలో **(మిగతా 3లో..)**

# సీఎం కేసీఆర్‌తో రామచంద్ర మిషన్ ప్రతినిధుల భేటీ



హైదరాబాద్ : గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ రంగంతో పాటు పలు సామాజిక రంగాల్లో సేవలు అందిస్తున్న ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక సంస్థ, రామచంద్ర మిషన్ ప్రతినిధులు ఆదివారం ప్రగతి భవన్‌లో సీఎం కేసీఆర్‌తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. హైదరాబాద్‌లో త్వరలో నిర్వహించనున్న ఆధ్యాత్మిక సమ్మేళనానికి హాజరు కావాల్సిందిగా మిషన్ ప్రస్తుత ఆధ్యాత్మిక గురువు కమలేశ్ పటేల్ సీఎం కేసీఆర్‌ను ఆహ్వానించారు. తాము నిర్వహిస్తున్న సామాజిక సేవా ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. వారి వెంట మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తదితరులు ఉన్నారు.

# భారీ భద్రత మధ్య జమ్ములో కొనసాగుతున్న రాహుల్ జోడోయాత్ర



శ్రీనగర్ : జమ్ములో పేలుళ్ల అనంతరం అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో యాత్ర ఆదివారం పున: ప్రారంభమైంది. ఉదయం ఏడుగంటలకు జమ్ము డివిజన్‌లోని కతువా జిల్లా హీరానగర్ నుండి ప్రారంభమైన యాత్ర నెమ్మదిగా కొనసాగుతోంది. **(మిగతా 2లో..)**



# మతం పేరుతో జనాల్ని చీల్చే వారిని దూరంగా పెట్టాలి

హైదరాబాద్: భారతమాతకు హారతి అంటే.. దేశంలోని 130 కోట్ల మంది జీవితాల్లో వెలుగు నింపడమేనని, కులం, మతం, వర్గం, వర్ణం, జిల్లా, భాష పేరుతో జనాన్ని చీల్చే శక్తులు, వ్యక్తులను దూరం పెట్టాలన్నారు భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు. ఆదివారం హైదరాబాద్ లోని నెక్లెస్‌రోడ్, పీపుల్స్ ప్లాజాలో జరిగిన భారత మాతకు హారతి కార్యక్రమంలో ప్రసంగించారు. మనమంతా భారత మాత పుత్రుల యని తెలియజేయ డానికి.. మన మంతా ఒక్కటే అనే సంకల్పంతో నిర్వహిస్తున్నదే 'భారతమాతకు మహాహారతి' కార్యక్రమం అన్నారు. కన్నతల్లి, జన్మభూమి, మాతృభాష, మాతృ దేశాన్ని మర్చిపోకూడదు.. మర్చిపోతే వాడు మానవుడే కాదన్నారు.మన చరిత్రలో ఎప్పుడూ ఇతరులపై దండెత్తలేదని, శాంతి, అహింస మన రక్తంలో ఉందని, దేశ సంపదను, సంస్కృతిని బ్రిటీష్ వారు దోచుకున్నారని ఉద్ఘాటించారు.

# అధిష్టానం నిర్ణయించిన వ్యక్తిని సీఎం గద్దెపై కూర్చోబెడ్తా : రేవంత్ రెడ్డి



మహబూబ్ నగర్ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకరావడమే తన లక్ష్యమని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. అధిష్టానం నిర్ణయించిన వారిని సీఎం గద్దెపై కూర్చోబెట్టే వరకూ తాను విశ్రమించనని స్పష్టం చేశారు. టీపీసీసీ ఇంచార్జ్?గా మాణిక్ రావ్ ఠాక్రే వచ్చాక పార్టీలో గొడవలన్నీ సమసిపోయాయని చెప్పారు. నాగర్ కర్నూల్?లో దళిత గిరిజన ఆత్మగౌరవ సభలో ఆయన పాల్గొన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉన్న 14 సీట్లలోనూ కాంగ్రెస్? జెండా ఎగరేయాలని పార్టీ శ్రేణులకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. పాలమూరులో కట్టిన ప్రాజెక్టులన్నీ కాంగ్రెస్ ఇచ్చినవేనన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రారంభించింది కాంగ్రెస్ అన్న ఆయన.. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ను మంజూరు చేసింది కాంగ్రెస్సే అని చెప్పారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. తెలంగాణకు దళితుడు కాదు దరిద్రుడు సీఎం అయ్యారని రేవంత్ రెడ్డి విమర్శించారు. దళితులు, గిరిజనులకు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. దళితులు, గిరిజనుల త్యాగాలతో సాధించిన తెలంగాణను ఆగం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికలపుడు ఓట్ల కోసం వస్తే కేసీఆర్ ను తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. నాగం జనార్ధన్ తో పెట్టుకుంటే గాలి జనార్ధన్ రెడ్డికి పట్టిన గతే మర్రి జనార్ధన్ రెడ్డికి పడుతుందని అన్నారు. అధికారం శాశ్వతం కాదని, మర్రి జనార్ధన్ రెడ్డి గుర్తుపెట్టుకోవాలన్నారు. దొరలకు బీఆర్ఎస్, పెట్టుబడిదారులకు బీజేపీ ఉంటే దళిత , గిరిజనులకు కాంగ్రెస్ పార్టీ ఉందని చెప్పారు.

**దాడులకు భయపడేది లేదు : ఠాక్రే**

మార్కండేయ ప్రాజెక్టు చూడటానికి వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నేతలు దాడులకు దిగడం దుర్మార్గమని టీపీసీసీ ఇంచార్జ్ మాణిక్ రావ్ ఠాక్రే అన్నారు. దాడులకు భయపడేది లేదని, పేదల పక్షాన కాంగ్రెస్ ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ దాడులకు పాల్పడితే కాంగ్రెస్ ప్రజల తరుపున పోరాడుతుందని చెప్పారు. పార్టీ తీసుకునే నిర్ణయాలకు అందరి మద్దతు ఉండాలని కోరారు.

# ప్రగతిభవన్ ముట్టడి.. ఇంకా పోలీస్ స్టేషన్లలోనే టీచర్లు



హైదరాబాద్ :ప్రగతి భవన్ ముట్టడికి వచ్చిన టీచర్లను పోలీసులు ఇంకా వదిలిపెట్టలేదు. దీంతో చిన్నపిల్లలతో పోలీస్ స్టేషన్లలోనే టీచర్లు పడిగాపులు కాస్తున్నారు. వ్యక్తి గత వివరాలు నమోదు చేసుకున్న తర్వాత పంపిస్తారని తొలుత టీచర్లు భావించారు. అయితే పోలీసులు పంపకపోవడంతో వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి కనీస వసతులు లేకపోవడంతో టీచర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రగతి భవన్ ముట్టడికి వచ్చిన టీచర్లను పోలీసులు అరెస్ట్ చేసి పంజాగుట్ట, బొల్లారం, గోశామహల్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. అయితే స్టేషన్లలో కనీస భోజన వసతులు కల్పించలేదని టీచర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ లేకపోవడంతో తమ పిల్లలు ఇబ్బంది పడుతున్నారని వాపోతున్నారు.

## పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)
అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2.మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3.ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్దాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5.డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్దిస్టులకు సేపరేట్ ఎలక్ట్రోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6.సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## క్యూబా ప్రజలు నిరూపించారు: అలైదా గువేరా

(మొదటి పేజీ తరువాయి)

క్యూబాను చూసి అమెరికా భయపడుతోందని అలైదా గువేరా అన్నారు. క్యూబాలో విద్య, వైద్యం ఉచితంగా ఇస్తున్నామని వివరించారు. ఆ దేశంలో సహజ వనరులకు క్యూబా ప్రజలే యజమానులని చెప్పారు. ప్రపంచంలో ఉన్న వనరులను కొల్లగొట్టడానికి అమెరికా అలవాటు పడిందని, క్యూబాను ఆర్థిక దిగ్బంధనం చేస్తోందని చెప్పారు. క్యూబా బలోపేతమైతే ఎలా ఉంటుందో అమెరికాకు బాగా తెలుసన్నారు. అమెరికా సంయుక్త రాష్ట్రాలు క్యూబాను వేరే దేశంతో వ్యాపారం చేయకుండా అడ్డుకుంటున్నాయని ఆరోపించారు. న్యూజిలాండ్ పాల ఉత్పత్తులను క్యూబాకు దిగుమతి చేసుకున్నామని, అయితే.. క్యూబా పోర్టుకు వచ్చిన షిప్ అమెరికాకు ఆరు నెలలు రాకుండా ఆ దేశ ప్రభుత్వం నిషేధం విధిస్తోందని, అయినా తాము తమ వాణిజ్యాన్ని కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. తాము అమెరికాతో పోరాటం చేస్తున్నామని అలైదా గువేరా అన్నారు. ప్రపంచ దేశాల సంఘీభావంతో ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తమకు మద్దతు తెలిపిన దేశాలకు కూడా తాము క్యూబా తరపున మద్దతు తెలుపుతున్నామని గుర్తు చేశారు. ఏ దేశమైనా ఆంక్షలు లేకుండా ఉండాలంటే ఆ దేశం చైతన్యం కావాలన్నారు. క్యూబాలో ఫిడెల్ క్యాస్ట్రో మొదటి నుండి విద్యకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. క్యూబాలో ఫిడెల్ క్యాస్ట్రో ఆశయాలను కొనసాగిస్తున్నామన్నారు. కరోనా సమయంలో క్యూబాలో ఐదు రకాల వ్యాక్సిన్స్ తయారు చేశామన్నారు. క్యాన్సర్ నిరోధక వ్యాక్సిన్ ను క్యూబాలో తయారు చేసే పనిలో ఉన్నామని వివరించారు.వైద్య రంగంలో క్యూబా మెరుగైన స్థానంలో అలైదా గువేరా ఉందన్నారు. క్యూబా పేద దేశం కావొచ్చు గానీ, తాము మరణించాక ధనవంతులుగా చనిపోవాలని ఆశిస్తున్నామని చెప్పారు. క్యూబాలో మహిళా సాధికారత అమలు జరుగుతోందన్నారు. క్యూబా వైద్య సిబ్బందిలో 72 శాతం మంది మహిళలే ఉన్నారన్నారు. ఇండియాలా తాము మహిళను ప్రధానమంత్రిగా చూడలేకపోయామని, దానిపై తమ పోరాటం కొనసాగిస్తున్నామని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో భాగస్వామ్యమైతే దేశం అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందన్నారు. కొత్త తరాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. తమ దేశంలో పిల్లలను పవిత్రంగా భావిస్తామని, వారికి ఇబ్బంది కలిగిస్తే క్యూబా సమాజంలో తప్పించుకోలేరని గుర్తు చేశారు. ఇంకా తమ దేశం చాలా రంగాల్లో ముందుకు వెళ్లాల్సి ఉందని చెప్పారు. క్యూబా సార్వభౌమాధికారం కలిగిన స్వతంత్ర దేశమని, ఇదే విధానాన్ని క్యూబా కొనసాగిస్తోందని చెప్పారు. విజయం సొంతమయ్యే వరకూ పోరాటం చేయాలన్న చే గువేరా స్ఫూర్తితో ముందుకు సాగుతామని వ్యాఖ్యానించారు.

## భారీ భద్రత మధ్య జమ్ములో కొనసాగుతున్న రాహుల్ జోడోయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

జమ్ముకాశ్మీర్ పార్టీ అధ్యక్షుడు వికార్ రసూల్ వని, వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ్ భల్లాలతో పాటు వందలాది మంది పార్టీ కార్యకర్తలు పార్టీ జెండాలతో యాత్రలో పాల్గొన్నారు. శనివారం పేలుళ్లతో యాత్రకు విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఉదయం 8 గంటలకు యాత్ర సాంబ జిల్లాలోకి చేరుకుంది. రహదారికి ఇరువైపులా వేచి ఉన్న కార్యకర్తలు, పార్టీ మద్దతుదారులు రాహుల్‌కు స్వాగతం పలికారు. సుమారు 25 కిలోమీటర్లు ప్రయాణించిన తర్వాత చక్ నానక్ వద్ద యాత్రకు విరామం ఇవ్వనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. సోమవారం ఉదయం తిరిగి యాత్రను ప్రారంభించనున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. అయితే ఈ ప్రాంతం అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉండటంతో భద్రతా దళాలు జమ్ము - పఠాన్‌కోట్ హైవేను మూసివేశారు. శాంతియుతంగా మార్చ్‌ను నిర్వహించేందుకు పోలీసులు, సిఆర్‌పిఎఫ్, ఇతర భద్రతా దళాలు తగిన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. శనివారం జమ్మూలోని నర్వాల్ పారిశ్రామిక ప్రాంతంలో జరిగిన బాంబు పేలుళ్లలో తొమ్మిది మంది గాయపడిన సంగతి తెలిసిందే. సమీప గ్యారేజీలో నిలిపివుంచిన ఎస్‌యువి, ఆ పక్కనే ట్రాన్స్‌పోర్ట్ నగర్‌లో ఆపిన మరో వాహనాల్లో అమర్చిన ఎల్‌ఇడిలు ఈ పేలుళ్లకు కారణమని భావిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. శనివారం అర్ధరాత్రి దాటాక జమ్ములోని బజల్తా వద్ద జరిగిన మూడో పేలుడులో ఓ పోలీసు గాయపడినట్లు అధికారులు తెలిపారు.

## ఖమ్మంపై పట్టు సడలుతోందా..?

ఖమ్మం, జనవరి 22:తెలంగాణలో ఉన్న అన్నీ జిల్లాలు ఒక ఎత్తు అయితే..ఖమ్మం జిల్లా ఒక ఎత్తు అనే చెప్పాలి. ఏపీకి దగ్గరగా ఉన్న ఈ జిల్లాలో కాస్త తెలంగాణ కంటే ఏపీ సంస్కృతి ఎక్కువ కనిపిస్తుంది. అలాగే రాజకీయ పరంగా అన్నీ జిల్లాల్లో తెలంగాణ సెంటిమెంట్ తో బిఆర్ఎస్ సత్తా చాటితే..ఖమ్మంలో జిల్లాలో మాత్రం బిఆర్ఎస్ రాజకీయం వర్కౌట్ అయ్యేది కాదు. గత రెండు ఎన్నికల్లోనూ ఖమ్మంలో గులాబీ పార్టీకి చావు దెబ్బలే తగిలాయి.గత ఎన్నికల్లో అన్నీ జిల్లాల్లో బిఆర్ఎస్ హవానే..కానీ ఖమ్మంలో కాంగ్రెస్ హవా నడిచింది. పైగా ఇక్కడ టీడీపీ కూడా స్ట్రాంగ్. అందుకే 2018 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో ఉన్న 10 సీట్లలో కాంగ్రెస్-టీడీపీ పొత్తులో 8 సీట్లు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ 6, టీడీపీ 2 సీట్లు గెలుచుకుంది. పరోక్షంగా కాంగ్రెస్ సపోర్ట్ తో వైరలో ఇండిపెండెంట్ గెలిచారు. కేవలం ఒక ఖమ్మం అసెంబ్లీ మాత్రమే బిఆర్ఎస్ స్వల్ప మెజారిటీతో దక్కించుకుంది.అయితే అధికారంలోకి వచ్చాక బిఆర్ఎస్ అక్కడ కాంగ్రెస్, టీడీపీలని దెబ్బతీస్తూ ముందుకెళ్లింది. 4 గురు కాంగ్రెస్, ఇద్దరు టీడీపీ, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేని లాగేసుకున్నారు.దీంతో ఖమ్మంలో బిఆర్ఎస్ లీడ్ పెరిగింది. అలా అని ఖమ్మంలో కాంగ్రెస్ బలం తక్కువ కాదు. కానీ నిదానంగా ఇప్పుడు అక్కడ కాంగ్రెస్ పట్టు తగ్గుతుందా? అనే పరిస్తితి. నేతలు పూర్తి స్థాయిలో దూకుడుగా పనిచేయకపోవడం, మరోవైపు బిఆర్ఎస్ రాజకీయంగా బలపడటం, అటు బిజేపి సైతం ఖమ్మంలో కీలక నేతలని లాగాలని బలపడాలని చూస్తున్న తరుణంలో ఖమ్మంలో కాంగ్రెస్ పట్టు తప్పుతున్నట్లు కనిపిస్తోంది. ఇలా పట్టున్న జిల్లాపై కూడా కాంగ్రెస్ ఫోకస్ చేసి పనిచేస్తున్నట్లు లేదు..పెద్దగా పట్టించుకోవడం లేదు. దీని వల్ల జిల్లాలో కాంగ్రెస్‌కు డ్యామేజ్ పెరిగేలా ఉంది. ఇప్పటికైనా మేలుకుని నేతలు కలిసికట్టుగా పనిచేస్తే మళ్లీ ఖమ్మంలో సత్తా చాటవచ్చు.

# ప్రచారమే ప్రధానమా....



ప్రధాని మోడీకి ఎన్నికల లబ్ధి వినా మరేం కనిపించడం లేదా? ఆఖరికి గణతంత్ర దినోత్సవాలను కూడా ఎన్నికలలో లబ్ధి చేకూర్చే కార్యక్రమంలా మార్చేస్తారా? అంటే పరిస్థితులు గమనిస్తుంటే ఔననే అనాల్సి వస్తోంది. బడుగులకు పెద్ద పీట వేయాల్సిందే.. ఎవరూ కాదనరు. వారి ఆదాయం పెంపునకు మార్గాలు చూపాలి. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి. కానీ ఒక ఉత్సవానికి ముఖ్య అతిథిలను చేసేసి చేతులు దులిపేసుకుంటే సరిపోతుందా? కానీ మోడీ మాత్రం అలా చేస్తే చాలు ఓట్లు వాటంతటవే రాలుతాయని అంటున్నారుఈ ఏడాది గణతంత్ర దినోత్సవాలను బడుగులకు భాగస్వామ్యం థీమ్ తో నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. ఈ థీమ్ తో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా గణతంత్ర స్ఫూర్తిని చాటుతున్నామని మోడీ సర్కార్ ఘనంగా ప్రచారం చేసుకుంటోంది. అంతే కాకుండా సాధారణంగా గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మొదటి వరుసలో కూర్చునే అవకాశాన్ని వీవీఐపీలకు ఇస్తారు. కానీ ఈ సారి బడుగుల భాగస్వామ్యం థీమ్ తో నిర్వహిస్తున్న ఈ గణతంత్ర దినోత్సవంలో మాత్రం ఆ అవకాశాన్ని రిక్షా కార్మికులు, తోపుడు బండ్ల వ్యాపారులకు ఇస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఎన్నికల వేళ బడుగుల ఓట్లకు గాలం వేయడానికి మోడీ సర్కార్ వేసిన కొత్త ఎత్తుగడగానే దీనిని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కరోనా కష్ట కాలంలో తోపుడు బండ్ల కార్మికులను ఆదుకోవడం కోసం అంటు ఘనంగా ప్రకటనలు గుప్పించినా ఆ తరువాత వారిని పూర్తిగా విస్మరించిన కేంద్రం ఇప్పుడు ఎన్నికల వేల ఓట్ల గాలం కోసం కొత్త కొత్త ఎత్తుగడలతో ముందుకు వస్తోందంటున్నారు. వీవీఐపీలకు కాకుండా రిక్షా కార్మికులు, కూరగాయలు అవ్మే చిరు వ్యాపారులకు కేటాయించినట్టు కేంద్రం స్పష్టం చేసింది. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫతా అల్-సిసి ఈ ఏడాది గణతంత్ర దినోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరౌతున్నారు. మొత్తం 45,000 మంది ఈ పెరేడ్ లో కూర్చునే సదుపాయం ఉంది. రాజ్ పథ్ రోడ్డును కర్తవ్యపథ్ గా పేరు మార్చాక జరుగుతున్ తొలి రిపబ్లిక్ డే పెరేడ్ ఇదే. మరో వైపు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఉద్యోగాలకు ఎంపికైన 71 వేల మందికి ప్రధాని మోడీ నియామక పత్రాలు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి రోజ్ గార్ మేళా అని పేరు పెట్టి ఘనంగా ప్రచారం చేసుకున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉద్యోగ నియామకపత్రాలను పంపిణీ చేసిన మోడీ.. ఇటువంటి మేళాల ద్వారా యువతకు సాధికారత లభిస్తుందన్నారు. రోజ్ గార్ మేళా ద్వారా స్టెనోగ్రాఫర్, జూనియర్ అకౌంటెంట్, ఇన్‌కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, టీచర్, నర్సు, డాక్టర్, సోషల్ సెక్యూరిటీ ఆఫీసర్, పర్సనల్ అసిస్టెంట్, మల్టీ టాస్క్ స్టాఫ్ లకు మోడీ నియామక పత్రాలు అందజేశారు.ఏడున్నర దశాబ్దాలలో గతంలో ఎవరికీ ఉద్యోగాలు రాలేదా? నియామక పత్రాలు అందుకోలేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమయ్యే విధంగా మోడీ చేసిన ఈ హంగామా రాజకీయ వర్గాలలో తీవ్ర విమర్శలకు తావిచ్చింది. ఎన్నికల ప్రయోజనాలు లక్ష్యంగా ఇటీవలి కాలంలో ప్రధాని మోడీలో ప్రచార యావ విపరీతంగా పెరిగిపోయిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బీజేపీ సర్కార్ కేంద్రంలో అధికారం చేపట్టడానికి పూర్వం కూడా కోట్లాది మంది తమ అర్హతలను ప్రూవ్ చేసుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు పొందారు. అయినా అప్పటి ప్రభుత్వాలేవీ ఇలా అర్భాటంగా ప్రచార పర్వానికి తెరతీసిన దాఖలాలు లేవు. ఎన్నికలు గతంలోనూ జరిగాయి. కానీ అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా ఇప్పటి మోడీ సర్కార్ లాగా ఒక పద్ధతి ప్రకారం..జరిగే నియామకాలను రాజకీయ ప్రయోజనం కోసం ఉపయోగించుకున్న దాఖలాలు వేవు. ఉద్యోగ నియామకాల ప్రక్రియను పర్యవేక్షించే వ్యవస్థలు ఉన్నాయి. వాటి ద్వారానే ఉద్యోగ నియామకాలకు నోటిఫికేషన్లు వెలువడతాయి. ఆయా వ్యవస్థల ఆధ్వర్యంలోనే రాత పరీక్షలు జరుగుతాయి. అందులో క్వాలిఫై అయిన వారికి ఇంటర్వ్యూలకు కాల్ లెటర్స్ వస్తాయి. ఇంటర్వ్యూలో కూడా అర్హత సాధించిన వారికి ఉద్యోగాలు లభిస్తాయి. ఇదీ నియామక ప్రక్రియ. ఆ విధంగా తమను తాము ప్రూవ్ చేసుకుని, రాత పరీక్షలో, ఇంటర్వ్యూలో నెగ్గి ఉద్యోగాలకు అర్హత సాధించిన వారికి నియామకపత్రాల పంపిణీ అంటూ మోడీ ఆర్భాటం చేయడమేమిటన్న ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. ఈ ఏడాది తొమ్మిది రాష్ట్రాల అసెంబ్లీ లకు ఎన్నికలు జరగనున్నాయి.. ఆ తరువాత వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలలో ప్రధాని మోడీ పార్టీ లక్ష్యమేమిటో ప్రకటించేశారు.

# అంతా సగం సగం..

**విద్య, వైద్యంపై ఏటా తగ్గుతోన్న కేంద్ర వ్యయం**

**గత ఎనిమిదేళ్లుగా జిడిపిలో 1.4శాతం దాటలేదు : రాజకీయ విశ్లేషకులు**

**సామాజిక సంక్షేమానికి అరకొర నిధులు**



న్యూఢిల్లీ : ఒక దేశం సమగ్ర అభివృద్ధితో ముందుకు వెళ్లాలంటే ఆ దేశ కేంద్ర బడ్జెట్ అత్యంత కీలకం. ఈ బడ్జెట్‌ను దృష్టిలో పెట్టుకొనే రాష్ట్రాలు తమ తమ బడ్జెట్‌కు రూపకల్పన చేస్తాయి. ఫిబ్రవరి 1, 2023న మోడీ సర్కార్ 2023-24 కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు సిద్ధమవుతున్న మోడీ సర్కార్, ఈసారి బడ్జెట్‌లో పేర్కొనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు గత బడ్జెట్‌కు సంబంధించి అంచనాలు, సవరింపులు, వాస్తవ గణాంకాలు బయటకు రాబోతున్నాయి. గత ఎనిమిదేళ్లుగా అభివృద్ధి, సంక్షేమంపై మోడీ సర్కార్ వ్యయం అరకొరగా ఉందనీ, ఇప్పుడున్న అవసరాలకు కేటాయింపులు సరిపోవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బడ్జెట్ కాగితాల్లో పేర్కొనే మొత్తాలకు.. వాస్తవ వ్యయానికి చాలా తేడా ఉంటున్నదన్న విమర్శలున్నాయి. ఉదాహరణకు గత బడ్జెట్‌లో ఉపాధి హామీ (నరేగా) చట్టానికి కేటాయింపులు భారీగా చూపారు. కానీ ప్రతి రాష్ట్రంలో ఉపాధి హామీ కార్మికులకు పెద్ద మొత్తంలో వేతన బకాయిలు పేరుకుపోయాయి. రెవెన్యూ ఆదాయం గతకొన్నేళ్లుగా తగ్గుతూ వస్తోంది. పెట్టుబడి వ్యయంపై కేంద్రం చెబుతున్న లక్ష్యాలు చేరాలంటే రెవెన్యూ ఆదాయం 65శాతం పెరగాల్సి ఉంది. 2021, 22లోనూ ద్రవ్యలోటు పెద్ద ఎత్తున కనపడింది. ఈ ఏడాది మరింత పెరిగి ఉంటుందని సమాచారం. ఉచిత రేషన్ ద్వారా పేదలు పొందుతున్న లబ్దికన్నా, పన్ను మినహాయింపులు, ఇతర ప్రయోజనాలతో దేశంలోని బడా కార్పొరేట్లకు కేంద్రం నుంచి దక్కుతున్నది అత్యధికంగా ఉంది.

**సామాజిక సంక్షేమం**

ఉపాధి హామీ, గ్రామ్ సడక్ యోజన, మధ్యాహ్న భోజనం, ఆయుష్మాన్ భారత్.. మొదలైన వాటిపై బడ్జెట్ గణాంకాలు అంత గొప్పగా ఏమీలేవు. ప్రపంచంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా పేరొందిన 'ఉపాధి హామీ' చట్టాన్ని బలహీన పర్చడానికి కేంద్రం చేయని ప్రయత్నం లేదు. క్రితం బడ్జెట్‌లో రూ.98 వేలు కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్ (2022-23)లో రూ.73 వేల కోట్లు కేటాయించింది. 25.2శాతం నిధులు కోతపెట్టింది. కోవిడ్ సంక్షోభం, లాక్‌డౌన్ నిబంధనల వల్ల పట్టణాల్లోని కోట్లాదిమంది ఉపాధి కోల్పోయి గ్రామాలకు తరలివెళ్లారు. వారిని ఆదుకునేందుకు ఉపాధిహామీ చట్టం పెద్ద దిక్కుగా మారింది. అయినా వేతనాల చెల్లింపుల్లో వేల కోట్లు బకాయిలున్నాయి. తొమ్మిదేళ్ల క్రితం మన్మోహన్ సర్కార్ ఉపాధి హామీ చట్టంపై వ్యయం (మొత్తం బడ్జెట్‌లో) 2.4శాతం. ఇప్పుడు కేంద్రం చేసిన వ్యయం 2.6శాతం. సంక్షోభ సమయంలోనూ పథకంపై వ్యయాన్ని కేంద్రం పెంచలేదని గణాంకాలు చెబుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకంలో గణాంకాలతో గారడీ చేస్తోంది. 2018-19లో రూ.6,400కోట్లు కేటాయించింది. వాస్తవ వ్యయం రూ.3,200 కోట్ల దగ్గర ఆగిపోయింది. 2020-21లోనూ కేటాయింపు రూ.6వేల కోట్ల పైన చూపారు, వ్యయం రూ.3100 కోట్లు మాత్రమే. క్రితం ఏడాది (2021-22) వాస్తవ వ్యయం రూ.3199 కోట్లు ఉండగా, 2022-23లో దానికి రెట్టింపు రూ.6412 కేటాయింపులు చేసింది. వాస్తవ వ్యయానికి రెట్టింపు కేటాయింపులు చూపుతూ దేశ ప్రజల్ని కేంద్రం మభ్యపెడుతోంది.

**ఆరోగ్యం, విద్య**

దాదాపు ఎనిదివేళ్లుగా ప్రజా ఆరోగ్యం, విద్యపై కేంద్రం అశ్రద్ధ చేస్తున్నది. మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంతా అటకెక్కింది. దేశ జిడిపిలో నిధుల వ్యయం కేవలం 1.4శాతానికి పరిమితమైంది. కోవిడ్-19 సంక్షోభ సమయంలో వైద్యంపై చేసిన ఖర్చును పరిగణనలోకి తీసుకున్నా జిడిపిలో ఆరోగ్యం వాటా 2శాతం దాటడం లేదు. ఆరోగ్యం, విద్య రాష్ట్ర జాబితాలోని అంశమంటూ కేంద్రం తప్పించుకుంటున్నది. 2014-15 ఆర్థిక సంవత్సరం నుంచి ప్రజారోగ్యంపై వ్యయం తగ్గుతూ వస్తోంది. మూడేళ్లుగా కోవిడ్ సంక్షోభంతో రాష్ట్రాల ఆదాయాలు దెబ్బతిన్నాయి. అయినప్పటికీ ఆయా రాష్ట్రాల్లో ప్రజారోగ్యంపై రాష్ట్రాల వ్యయం గణనీయంగా పెరిగింది. జిఎస్‌డిపిలో ఏడు శాతం కేరళ ఖర్చు చేయగా, ఢిల్లీ 11శాతం ఖర్చు చేసింది. రాష్ట్రాల సగటు జిఎస్‌డిపి 5శాతంపైనే ఉంది. ఉన్నత విద్యారంగంలో కేంద్ర వ్యయం నామమాత్రం. బడ్జెట్ వ్యయంలో పెరుగుదల ప్రతిఏటా 0.035 శాతం. యువత జనాభా, విద్యార్థుల సంఖ్యను దృష్టిలో పెట్టుకుంటే ఉన్నత విద్యపై కేంద్ర వ్యయం ఏమాత్రమూ సరిపోదని విశ్లేషకులు చెబుతున్నారు. ఉపాధ్యాయుల కొరత, మౌలిక వసతులు లేకపోవటం ఉన్నత విద్యారంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. వర్సిటీల్లో పరిశోధన, ఆవిష్కరణలు పడిపోతున్నాయి. ఈ రంగంలో స్వల్ప, మధ్య ఆదాయ దేశాల వ్యయం (జిడిపిలో) 1.5శాతం దాటుతోంది. భారత్‌లో ఒక శాతం లోపే. ఆరోగ్యం, రక్షణ, వ్యవసాయ పరిశ్రమల్లో పరిశోధన, ఆవిష్కరణల్ని ప్రోత్సహిస్తూ పలు దేశాలు ముందుకెళ్తుంటే, మనదగ్గర వ్యయంపై కోతలు విధిస్తున్నారు.

## ఆమ్రాబాద్ లో పులుల సందడి



మహబూబ్ నగర్, జనవరి 22:నాగర్ కర్నూల్ జిల్లా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో పులులు సందడి చేస్తున్నాయి. ఈ టైగర్ రిజర్వ్ ఫారెస్టులో ప్రస్తుతం 26 పులులు ఉన్నాయి. తెలంగాణ అటవీ, పర్యావరణ శాఖ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తోంది. తాజాగా మన్ననూర్ లోని వనమాలికలో నూతనంగా నిర్మించిన 6 కాటేజీలు, 8 సఫారీ వాహనాలను ప్రారంభించింది.ఈ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో వన్యప్రాణుల సంఖ్య బాగా పెరిగింది. దీంతో అడవుల ప్రత్యేకత కాపాడుతూనే, పర్యావరణహిత టూరిజం అందుబాటులోకి తీసుకువచ్చింది ప్రభుత్వం. దీనిలో భాగంగా అటవీ ప్రాంతాలు, టైగర్ రిజర్వుల సమీపంలో మరిన్ని ఎకో టూరిజం ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి కార్యాచరణ రూపొందించింది.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లో రూ. 1.20 కోట్ల వ్యయంతో ప్రత్యేకంగా తయారు చేసిన 8 సఫారీ వాహనాలు, రూ. 90 లక్షల వ్యయంతో నిర్మించిన 6 కాటేజీలను ప్రారంభమయ్యాయి. సహజమైన అటవీ వాతావరణంలోనే పులులను వీక్షించే అవకాశం, వెసులుబాటు కల్పించింది. ఇంకెందుకు ఆలస్యం చూసొచ్చేద్దాం రండి. అన్నట్లు ఇక్కడ ఆన్ లైన్ కాటేజీలు బుక్ చేసుకోవడానికి వెసులు బాటు ఉంది.

## మాస్టర్ ప్లాన్ల తో డ్యామేజ్




హైదరాబాద్, జనవరి 22 :మాస్టర్ ప్లాన్ ఈ పేరు వింటేనే.. బీఆర్ఎస్ నేతలు ఉలిక్కి పడుతున్నారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ వ్యవహారం చినికి చినికి గాలివానగా మారడంతో చివరికి ఆ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాల్సి వచ్చింది. ఇలాంటి మాస్టర్ ప్లాన్స్ ఇతర మున్సిపాలిటీలకూ రెడీ ఉన్నారు. అక్కడ కూడా ఆందోలనలు పెరిగే అవకాశాలు కనిపించడంతో ముందస్తుగానే మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని నిర్ణయిస్తున్నారు. శుక్రవారం మాస్టర్ ప్లాన్ ముసాయిదా రద్దు చేయాలని జగిత్యాల మున్సిపాలిటీ తీర్మానం చేసింది. మున్సిపల్ ఛైర్మన్ శ్రావణి ఆధ్వర్యంలో జరిగిన పాలకవర్గం.. తీర్మానం కాపీని ప్రభుత్వానికి అందిస్తామని తెలిపింది. తాము ప్రజల వైపే ఉంటామని .. రైతులు ప్రతిపక్షాల వలలో పడొద్దని మున్సిపల్ చైర్మన్ శ్రావణి కోరారు. రైతులకు ఆమోదయోగ్యం కానిది ఏదైనా తమకు ఆమోద యోగ్యం కాదన్నారు. మాస్టర్ ప్లాన్ ను అడ్డం పెట్టుకుని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఆరోపించారు. 1996లో కాంగ్రెస్ హయాంలో తయారు చేసిన మాస్టర్ ప్లాన్ తప్పుల తడకగా ఉందన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి హయాంలో జగిత్యాల టౌన్ అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. మాస్టర్ ప్లాన్ పై చర్చించడానికి జీవన్ రెడ్డి ఇంటికి వెళ్ళడానికి సిద్ధమన్నారు. మాస్టర్ ప్లాన్ ముసాయిదా మాత్రమేనని..ఈ విషయం జీవన్ రెడ్డికి ఎందుకు అర్థం కాలేదో చెప్పాలన్నారు. ఇకనైనా జీవన్ రెడ్డి రైతులను రెచ్చగొట్టడం ఆపాలని హితవు పలికారు.మరో వైపు కామారెడ్డి డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను రద్దు చేస్తూ కామారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఇవాళ నిర్ణయం తీసుకుంది. ఈ విషయమై మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రత్యేకంగా నిర్వహించారు. కామారెడ్డి మాస్టర్ ప్లాన్ ను నిరసిస్తూ విలీన గ్రామాలకు చెందిన 9 మంది కౌన్సిలర్లు రాజీనామాలు చేయాలని నిన్నటికి డెడ్ లైన్ విధించారు. ఇద్దరు బీజేపీ, నలుగురు కాంగ్రెస్ కౌన్సిలర్లు రాజీనామాలు చేశారు. అధికార బీఆర్ఎస్ కౌన్సిలర్లు రాజీనామాలు చేయలేదు. అయితే ఈ తరుణంలో ఇవాళ కామారెడ్డి మున్సిపల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను రద్దు చేస్తూ మున్సిపల్ పాలకవర్గం తీర్మానం చేసింది. మాస్టర్ ప్లాన్లు రద్దు చేయ దంతో రైతులు శాంతించారు. ఉద్యమాలు నిలిపివేశారు. దీంతో బీఆర్ ఎస్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే మున్సిపాలిటీల అభివృద్ధి కోసం తీసుకు వచ్చిన మాస్టర్ ప్లాన్లను రైతుల ఆందోళనతో నిలిపి వేయడంతో తదుపరి ఏం చేయాలన్నదానిపై అధికార వర్గాలు మల్ల గుల్లాలు పడుతున్నాయి.కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించాలా లేకపోతే ప్రస్తుత పరిస్థితి కొనసాగించాలా అనేది నిర్ణయం తీసుకోలేకపోతున్నారు.

# పార్స్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణకు అవగాహన సదస్సు...









(మొదటి పేజీ తరువాయి)

అనుకున్న ప్రకారం సంతకాల సేకరణ పూర్తి చేయగలమని అనంతరం రాజకీయ పార్టీగా అవతరించడమే కాక 175 నియోజకవర్గాలలో నాయకులను నిర్ణయించి రాబోవు ఎన్నికలలో పాల్గొనవచ్చు అని ఆ విధంగా మన బహుజనుల రాజకీయంగా బలాన్ని నిరూపించుకొని రాజ్యాధికారం సాధించవచ్చు అని అన్నారు. అనంతర కార్యక్రమంలో పార్స్ ఆశయాలకు ఆకర్షితులై సభ్యునిగా చేరిన డాక్టర్ కందుల చందును పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి కేంద్ర కమిటీ సభ్యునిగా పార్స్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జునరావు, నేషనల్ కన్వీనర్ కె భాగ్య రావు మరియు సభ్యులు చేతుల మీదగా నియామక పత్రం అందజేసి అభినందనలు తెలియజేశారు.

**విజయా నర్సింగ్ సంస్థల విద్యాసంస్థల అధినేత తట్టి అర్జునరావు మాట్లాడుతూ..**

గత కొన్ని దశాబ్దాల నుండి బీసీలు అధికారంలోకి రావాలి అని అనేక బీసీ పార్టీలు నెలకొల్పాలని కొందరు నెలకొల్పి పరాభవం పొందిన వాళ్ళు కొందరు ఇలా అనేక రకాలుగా తలోక దారిలో పయనించి విఫలమయ్యారు అని అలాకాకుండా పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఒక ప్రణాళిక బద్ధంగా అనుబంధ సంఘాలలో సభ్యులను చేర్పించి అన్ని కులాల వారికి ప్రాధాన్యం చేకూరేలా ఆలోచన చేసి ముందుకు నడుస్తుందని రాబోయే అతి తక్కువ కాలంలో పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి అనేక విజయాలను సాధించడమే కాక రాజ్యాధికారం కూడా తప్పక సాధిస్తుంది అని తన ఆకాంక్షను తెలియపరిచారు.

**ఈ సందర్భంగా అడ్వైజరీ కమిటీ చైర్మన్ తట్టి అర్జున్ రావు మాట్లాడుతూ**

అనుబంధ సంఘాలలో ఉన్న సభ్యులందరితో ఒకరోజు నిర్ణయించుకొని సంతకాల సేకరణను ఒక ఉద్యమంలా ఎలా ముందుకు తీసుకువెళ్లాలి, రాజకీయ పార్టీగా ఎలా తయారవ్వాలి దాని ముందు మనం చేయాల్సిన పనులు అలాగే నాయకులుగా ఎదగాల్సిన వాళ్ళు తీసుకునే కొన్ని నిర్ణయాలపై రాబోవు రోజులలో ఒక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలి అని సలహా ఇచ్చారు. దీనిపై స్పందించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ శివ భాగ్య రావు ప్రతి ఒక్కరూ అర్జునురావు సలహాలను స్వాగతిస్తూ త్వరలో ఏర్పాటు చేయాలని కోరారు. మీడియా గురించి అర్జున్ రావు మాట్లాడుతూ డాక్టర్ శివ భాగ్య రావు స్థాపించిన స్నేహ గ్రూప్ సాకోపా శాఖలుగా విస్తరించి ఈరోజు బహుజనులకు ఒక మంచి ప్లాట్ఫారం మన కోసం ఏర్పాటు చేశారని మన బహుజనులు చేసే ప్రతి కార్యక్రమాన్ని మన మీడియా ద్వారా ప్రపంచానికి తెలియజేయవచ్చు అని మీడియా వ్యవస్థను ఏర్పాటు చేసిన శివ భాగ్య రావు కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆశయాలకు ఆకర్షితుడై ఈరోజు కేంద్ర కమిటీ సభ్యునిగా నియామక పత్రం తీసుకున్న డాక్టర్ కందుల చందు మాట్లాడుతూ మనిషిలో స్వార్థం ఉన్నంతవరకు మనము విజయం సాధించడం కాదని ఆ స్వార్థాన్ని ప్రక్కన పెట్టి ప్రజల కోసం బహుజన రాజ్యాధికారం కోసం పరితపిస్తున్న నేషనల్ కన్వీనర్ కటికల శివభాగ్య రావు కి ప్రతి ఒక్కరూ సహకరించి ఆయన అడుగుజాడలలో బహుజనులందరూ ముందుకు సాగి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తన వంతు సహాయ సహకారాలు శక్తివంచన లేకుండా అందిస్తానని మాట ఇచ్చారు. మన ఆలోచనలలో స్వార్థం లేకుండా పార్స్ ఆశయాలను అమలు చేయగలిగితే విజయం దానంతట అదే వస్తుంది అని ఈ కార్యక్రమాన్ని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి వివిధ అనుబంధ సంఘాల సభ్యులు సేకరణలో భాగంగా సి ఎస్ టి బి సి మైనారిటీ మరియు ఇతర వెనుకబడిన వర్గాల వారికి అవగాహన కల్పిస్తూ సంతకాల సేకరణ జరిపితే అతి తక్కువ కాలంలోనే అనుకున్న కార్యక్రమాలు విజయవంతం చేయొచ్చని అదేవిధంగా ఆశయాలు నచ్చి పార్స్ లో సభ్యునిగా చేరిన తనకు కమిటీ సభ్యునిగా నియామక పత్రం అందించినందుకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ శివభాగ్య రావు కు అడ్వైజరీ చైర్మన్ తట్టి అర్జునరావు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ సి మెంబర్ గుంజి నరసింహారావు స్టేట్ కోఆర్డినేటర్ కే రవి కుమార్ , స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు, ఏపీ స్టేట్ మాస్టర్ కి టీవీ ఛానల్ ఇంచార్జ్ గురజాల శ్రీనివాసరావు, స్టేట్ అడ్వైజరీ కమిటీ మెంబర్ దానరి కేశవరావు ఇతర పార్స్ అనుబంధ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ తో పొత్తుకు కాంగ్రెస్ యత్నాలు

హైదరాబాద్, జనవరి 22 :కాంగ్రెస్ పార్టీతో పొత్తుకోసం కేసీఆర్... తహతహ లాడుతున్నారా? ప్రస్తుత పరిస్థితిలో దేశం సంగతి ఎలా ఉన్నా రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రావాలంటే, కాంగ్రెస్ 'చే' తోడు అనివార్యమనే నిర్ణయానికి వచ్చారా? అంటే, అవుననే అంటున్నారు, అటూ ఇటూ ఉన్న ముఖ్య నేతల సన్నిహిత నాయకులు. నిజానికి ఇదేమి కొత్త విషయం కాదు. పొలిటికల్, మీడియా సర్కిల్స్ లో ఈ చర్చ చాలా కాలంగా జరుగుతూనే వుంది. ఇప్పుడు ఫ్రెష్ గా మరో మారు తెర మీదకు వచ్చింది. ఇటీవల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు భగ్గుమన్న నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యతిరేక వర్గం ముఖ్య నేతలు కొందరు, అంతకు ముందు ఏంతో కాలంగా, తాము చేస్తూ వచ్చిన భారాస తో పొత్తు ప్రతిపాదనను మరో మారు అధిష్టానం దృష్టికి తీసుకెళ్ళారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్, ఆ తర్వాత ప్రత్యేక పరిశీలకునిగా వచ్చిన దిగ్విజయ్ సింగ్ ద్వారా తమ ప్రతిపాదనను మరో మారు పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్ళారు. అప్పటినుంచి ఢిల్లీ హైదరాబాద్ మధ్య 'పొత్తు' ప్రతిపాదన చక్కర్లు కొడుతోందని విశ్వసనీయంగా తెలుస్తోంది. కాగా తాజాగా, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల మాజీ ఇంఛార్జ్ మాణిక్యం ఠాగూర్ అధిష్టానికి ఇచ్చిన నివేదికలో భారాస, కాంగ్రెస్ పొత్తు ప్రస్తవన చేసినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు వ్యవహారంపై తెలంగాణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెర వెనక నడుస్తున్న రహస్య రాయబారాల వివరాలను బయట పెట్టారు. తెలంగాణ కాంగ్రెస్‌లోని కొంతమంది సీనియర్లు తొమ్మిది నెలల క్రితం బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు ప్రతిపాదనను ఏఐసీసీ ముందు పెట్టారని తెలిపారు. బీఆర్ఎస్‌తో పొత్తుపై ఏఐసీసీ తమ అభిప్రాయాలను అప్పట్లో కోరిందని, అప్పట్లో తాము వద్దని చెప్పినట్లు అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తు గురించి పార్టీలో చర్చ జరిగిన మాట వాస్తవమేనని, తనకు పూర్తి సమాచారం ఉందని ఆయన అన్నారు. టీ ఆర్ ఎస్ తో కొట్లాడుతున్నప్పుడు పొత్తు పెట్టుకుంటే ఆ పార్టీకి సరెండర్ అయినట్లు ఉంటుందని అద్దంకి దయాకర్ అభిప్రాయపడ్డారు. గతంలో కేసీఆర్ బీహార్ వెళ్లి నితీష్ కుమార్‌ని కలిశారని, ఆ తర్వాత రెండు రోజులకే నితీష్ కుమార్ వెళ్లి రాహుల్ గాంధీని కలిసి కేసీఆర్‌ను కాంగ్రెస్‌లో కలువుకోవాలని కోరినట్లు అద్దంకి దయాకర్ చెప్పారు. కానీ రాహుల్ గాంధీ ఆ ప్రతిపాదనను పట్టించుకోలేదని, లైట్‌గా తీసుకున్నారని అన్నారు. బీఆర్ఎస్ ఇప్పటికీ కాంగ్రెస్‌తో పొత్తుకు ప్రయత్నాలు చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌లోని కొంతమంది సీనియర్లు ఏఐసీసీ దగ్గర బీఆర్ఎస్ పొత్తు గురించి ప్రపోజల్స్ ఇప్పటికీ పెడుతున్నారని, దయాకర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఇస్తే టీఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని గతంలో కేసీఆర్ హామీ ఇచ్చారని, కాంగ్రెస్‌తో బీఆర్ఎస్ పొత్తుకు రావాలని గతంలో కాంగ్రెస్ జాతీయ నేతలు కొంతమంది చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. బీఆర్ఎస్-కాంగ్రెస్ పొత్తుపై ఎప్పటినుంచో వార్తలు వినిపిస్తుండగా.. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వాటిని కొట్టిపారేస్తున్నారు. గతంలో రాహుల్ గాంధీ వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా బీఆర్ఎస్‌తో పొత్తు ఉండదని తేల్చి చెప్పారు.ఎవరైనా నేతలు బీఆర్ఎస్‌తో పొత్తు గురించి మాట్లాడితే పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని కూడా రాహుల్ వార్నింగ్ ఇచ్చారు.ఆ తర్వాత పొత్తు వార్తలకు చెక్ పడగా.. ఇటీవల మాణిక్యం ఠాగూర్ ఇచ్చిన రిపోర్టుతో మరోసారి చర్చ మొదలైంది. ఇదలా ఉంటే రాష్ట్ర కాంగ్రెస్ లో వర్గ పోరును చల్లార్చేందుకు, అధిష్టానం దూతగా హైదరాబాద్ వచ్చిన దిగ్విజయ్ సింగ్ ను కలిసిన మాజీ రాజ్యసభ సభ్యుడు ఒకరు తెలంగాణలో బీజేపీ అడ్డుకోవాలంటే బీఆర్ఎస్ తో పొత్తు అవసరమని చెప్పినట్లు తెలుస్తోంది. భారాస పొత్తుతో పోటీచేయడం వలన కాంగ్రెస్ సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామిగా అధికారాన్ని పంచుకుంటుంది.అదే ఒంటరిగా పోటీ చేసి ముక్కోణ పోటీలో ఇరవై పాతిక సీట్లు గెలిచినా, గత అనుభవాలను బట్టి చూస్తే గెలిచిన ఎమ్మెల్యేలను నిలుపుకోవడం కష్టమవుతుందని ఆయన వివరించినట్లు సమాచారం. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను గద్దల్లా ఎగరేసుకు పోవడానికి బీఆర్ఎస్ కు తోడు ఇప్పుడు బీజేపీ కూడా సిద్ధంగా ఉందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని, నిర్ణయం తీసుకోవాలని ఆయన హితబోధ చేసినట్లు తెలుస్తోంది. దీంతో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ అధిష్టానం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. కాగా, తొలి పర్యటనలో కొంత సమాచారం సేకరించిన తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇంచార్జి మాణిక్‌రావు థాకరే, తాజా పర్యటనలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పొత్తు విషయం పై కూడా ప్రత్యేక దృష్టి కేంద్రీకరిస్తారని తెలుస్తోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 23, జనవరి 2023

## సిద్ధాంత వారధి, తొలి విప్లవ సారథి లెనిన్

మానవ చరిత్రను పరికిస్తే ఎందరో మహామహా వ్యక్తులు సాక్షాత్కరిస్తారు. యోధులు, మేధావులు, సిద్ధాంతకర్తలూ సామ్రాట్టులు కవులూ ఇలా. వ్లాదిమిర్ ఇల్యిచ్ ఉల్యనోవ్ అనే అసలు పేరు గల లెనిన్‌తో పోల్చదగిన వారు కొద్దిమంది కూడా వుండరు. నూరేళ్ల కిందట అస్తమించిన ఆ మహావ్యక్తి మార్క్స్ సిద్ధాంతాన్ని మరింత ఆధునీకరించడమేగాక అమలు చేసి తొలి విప్లవం తీసుకువచ్చిన ధీశాలి. మార్క్స్, ఎంగెల్సుల బోధలను తన కాలానికి అనుగుణంగా సంపన్నం చేయడమే గాక ప్రపంచపు తొలి సామ్యవాద దుర్గంగా సోవియట్ యూనియన్‌ను స్థాపించి, తొలిగండాల నుంచి దాన్ని కాపాడి శక్తిగా మలచిన వ్యూహకర్త. దోపిడీ రాజ్యాలకు ప్రత్యామ్నాయంగా శ్రామిక రాజ్యానికి అంకురార్పణ చేసిన అనితర సాధ్యుడు. మార్క్సిస్టు సిద్ధాంత సారాన్ని, చరిత్ర గమనాన్ని సవ్యంగా అర్థం చేసుకుని ఖచ్చితమైన సైద్ధాంతిక రాజకీయ వ్యూహాలు అనుసరించగలిగిన అగ్రగణ్యుడు. ఇల్యా నికోలావిచ్, మరియా అలెగ్జాండ్రియా బ్లాంక్ దంపతులకు 1870 ఏప్రిల్ 22న లెనిన్ జన్మించాడు. తండ్రి స్వయంకృషితో స్కూళ్ల డైరెక్టరుగా ఎదిగారు. తల్లి పిల్లలను ప్రేమగా తీర్చిదిద్దారు. లెనిన్ అన్నయ్య అలెగ్జాండర్ విద్యార్థిగా వున్నప్పుడే జార్ చక్రవర్తిపై హత్యా ప్రయత్నం చేసి ఉరికంబమెక్కాడు. అన్నను ఎంతో ప్రేమించే లెనిన్ అన్న సాహసాన్ని స్మరిస్తూనే ఆ మార్గం సరైంది కాదని తెలుసుకున్నాడు. కజాన్ యూనివర్సిటీలో చదువుతున్నప్పుడే ప్రగతిశీల ఉద్యమాలతో సంబంధం పెరిగింది. మార్క్సిస్టు సాహిత్యంతో పరిచయమేర్పడింది. అప్పటికి రష్యాలో ఆ సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తున్న ప్లెఖనోవ్ వంటివారి లోపాలు కూడా తెలుసుకోగలిగాడు. కజాన్‌లో విద్యార్థిగా పోరాడుతున్నప్పుడే ఒక పోలీసు అధికారి 'నీవు గోడను ఢకొరెటున్నావు' అంటే 'కానీ అది కూలిపోవడానికి సిద్ధంగా వున్న గోడ' అని ధైర్యంగా జవాబిచ్చిన ధైర్యశాలి.పందొమ్మిదవ శతాబ్దం చివరి నాటికి పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అత్యున్నత దశకు చేరింది. ఆ వ్యవస్థ అనేక నూతన లక్షణాలు సంతరించుకుంది. 'సామ్రాజ్యవాదం–పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశ' (1916) అనే తన మహత్తర గ్రంథంలో లెనిన్ తొలిసారిగా ఈ లక్షణాలను క్రోడీకరించాడు. ఈ దశలో పెట్టుబడిదారీ విధానం గుత్త స్వభావం సంతరించుకుంటుంది. దేశాల ఆర్థిక వ్యవస్థల్లో గుత్త సంస్థలే కీలక పాత్ర వహిస్తాయి. శతాబ్ది చివరికి అమెరికా చమురు వ్యాపారంలో 90 శాతం రాక్‌ఫెల్లర్ చేతుల్లో వుంది. మోర్గాన్‌కు చెందిన స్టీల్ కార్పొరేషన్ మూడింట రెండు వంతులు ఉక్కు పరిశ్రమపై అదుపు కలిగివుంది. గుత్తాధిపత్యం సామ్రాజ్యవాద దశ మొదటి లక్షణం. సరుకుల ఎగుమతి బదులు పెట్టుబడి ఎగుమతి రెండో లక్షణం. 1914 నాటికి బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీల విదేశీ పెట్టుబడులు 2000 కోట్ల ఫ్రాంకుల వరకు వున్నాయి. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు కలగలసిన ఫైనాన్స్ పెట్టుబడి ప్రాబల్యం పెరగడం మూడో లక్షణం. నాలుగో లక్షణం వివిధ దేశాల గుత్తసంస్థలు చేతులు కలిపి గొలుసుకట్టుగా ఏర్పడ్డం చివరి లక్షణం ఈ క్రమంలో అగ్రస్థాయి పెట్టుబడిదారీ దేశాలు ప్రపంచ భూభాగాన్ని తమ మధ్య పంచుకోవడం ఆ పంపకాలలో వాటాలు పెంచుకోవడానికి పునర్విభజనకు యుద్ధాలు సృష్టించడం. ఇవీ లెనిన్ వివరించిన అంశాలు. వీటి ఆధారంగా తమ దేశంలో కర్తవ్యాలను వాటిని సాధించే రాజకీయ శక్తిగా కార్మికవర్గ పార్టీని ఆయన అంకురార్పణ చేశాడు. ఇరవయ్యవ శతాబ్ది ప్రారంభంలోనే రష్యా ప్రపంచ విప్లవ శక్తులకు ప్రధాన ప్రేరణ అయింది. 1898లో రష్యన్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఏర్పడింది. 1900లో తొలి విప్లవ పత్రిక 'ఇస్రో' ప్రచురణ ప్రారంభమైంది. 1903లో పార్టీ రెండవ మహాసభలో పార్టీ నాయకత్వానికి జరిగిన ఎన్నికలలో లెనిన్ భావాలను బలపరచేవారు అధికంగా ఎన్నికైనారు. తప్పుడు సిద్ధాంతాలను బోధించేవారు ఓడిపోయారు. వీళ్లనే బోల్షివిక్ (మెజారిటీ), మెన్షివిక్ (మైనారిటీ) అన్నారు. ఈ మహాసభ జార్ చక్రవర్తి కూల్చివేతతో సహా ప్రపంచంలో తొలి విప్లవాత్మక కార్యక్రమాన్ని ఆమోదించింది.1905 జనవరిలో సెయింట్ పీటర్స్‌బర్గ్ కార్మికులు సమ్మె చేశారు. జార్జి గపన్ అనే క్రైస్తవ మతగురువు బోధనలతో జనవరి 9 ఆదివారం నాడు లక్షన్నర మంది కార్మికులు జార్ నివసించే వింటర్ ప్యాలెస్‌కు ప్రదర్శనగా వెళ్లారు. జార్ రెండవ నికోలస్ సైన్యం ఇష్టానుసారం జరిపిన కాల్పులలో వెయ్యి మంది అక్కడికక్కడే చనిపోయారు. అదే 'రక్తసిక్త ఆదివారం'గా మిగిలిపోయింది. జార్ చక్రవర్తి పైన, ప్రభువుల కరుణపైన భ్రమలు పటాపంచలయ్యాయి. జూన్ నెలలో యుద్ధనౌక "పొటాంకిన్" లోని నావికా సిబ్బంది తిరుగుబాటు చేశారు. వారిని అణచేందుకు పంపిన సైనికులు కూడా కాల్పులు జరిపేందుకు నిరాకరించారు. 1905 డిసెంబర్‌లో కార్మికులు సాయుధ తిరుగుబాటు చేయగా అది విఫలమైంది. అయినా ఎన్నో గుణపాఠాలు నేర్పింది. ముఖ్యంగా కార్మికులలో ఐక్యత అవసరాన్ని చెప్పింది. "1905 డ్రెస్ రిహార్సల్ లేకపోతే 1917 అక్టోబర్ విప్లవం అసాధ్యమై వుండేది" అని లెనిన్ అన్నాడు. 20వ శతాబ్ది ప్రారంభం నాటికే వలసల కోసం అగ్రరాజ్యాల మధ్య ఘర్షణలు పరాకాష్టకు చేరుకున్నాయి. 1914 ఆగస్టు 1న మొదటి ప్రపంచ యుద్ధం ప్రజ్వరిల్లింది. అవకాశవాద కార్మిక నేతలు తమ తమ దేశాలలో పాలకులను బలపర్చే విధానం తీసుకున్నారు. 1914లో నెదర్లాండ్స్‌లో వున్న లెనిన్ కార్మికోద్యమానికి నూతన విప్లవ కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు. ఇది సామ్రాజ్యవాద యుద్ధమంటూ అవకాశవాద పోకడలను ఖండించాడు. సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చాలని పిలుపునిచ్చారు. ఆర్థిక, రాజకీయ అభివృద్ధిలో వేర్వేరు దేశాలు వేర్వేరు దశల్లో ఉన్నందువల్ల అన్ని చోట్లా ఒకేసారి సోషలిస్టు విప్లవం రావడం సాధ్యం కాదని చెప్పారు. పెట్టుబడిదారీ గొలుసులో బలహీనంగా వున్న లింకును తెంచవచ్చునన్నాడు. ఈ పోరాటంలో కార్మికవర్గం కొత్త మిత్రులను కూడగట్టుకోవాలి. రైతాంగం అప్పటికే మిత్రపక్షంగా మారిపోయింది. ఇక వలస దేశాల ప్రజలు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిపే పోరాటంతో కార్మికవర్గం భుజం కలపడం అవసరమని ఆయన ఉద్బోధించారు. ఉద్యమాభివృద్ధికి పత్రిక, పార్టీ పటిష్టతకు కేంద్రీకృత ప్రజాస్వామ్య సూత్రాలు అవసరమని నొక్కి చెప్పారు. అతివాద దుస్సాహసిక చర్యలను సరికాదని స్పష్టం చేస్తూ ప్రజలతో పాటు నడిచారు. మిగిలిన దేశాలతో పోలిస్తే యుద్ధానికి అంతగా సిద్ధంగాని రష్యాలో రాజకీయ, ఆర్థిక సంక్షోభాలు తలెత్తాయి. ఆహార కొరత తీవ్రంగా ఉంది. 1917 నాటికి ప్రజల అసంతృప్తి తీవ్ర స్థాయికి చేరింది. ఆ జనవరిలో లక్షలాది మంది కార్మికులు అనేక సమ్మెలు చేశారు. ప్రజలు అంతకంతకు వెల్లువగా కదిలారు. మార్చి 12 నాటికి పెట్రోగ్రాడ్ తిరుగుబాటుదారుల స్వాధీనమైంది. మార్చి 15న ఒక తాత్కాలిక ప్రభుత్వమేర్పడింది. ఆ ప్రభుత్వంలో వామపక్ష పదజాలం వాడే కెరెన్‌స్కీ అనే ఒకే ఒక్క బూటక 'ప్రజాతంత్ర'వాది చోటు సంపాదించాడు. ఆ రోజునే రైల్వే కార్మికులు జార్ రైలును నిలిపివేసి అధికారం వదులుకుంటున్నట్లు సంతకం చేయించారు. ఆవిధంగా జార్ నిరంకుశ పాలన సమాప్తమైంది. లెనిన్ చెప్పినట్లు యుద్ధం అంతర్యుద్ధంగా మార్చబడింది. రష్యాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. వివిధ స్థాయిలలో కార్మిక, కర్షక ప్రతినిధులతో సోవియట్లు అనేవి ఏర్పడ్డాయి.

# గవర్నర్ ప్రసంగం - రాజ్యాంగ ప్రాధాన్యత



ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసే ప్రసంగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగం అనే విషయం భారత రాజ్యాంగ వ్యవస్థ గురించి ఎరిగిన వారెవరికైనా తెలిసిన విషయమే. ఆ ప్రసంగంలో గవర్నర్ వ్యక్తిగతమైన అంశాలకు తావులేకుండా కేవలం ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు మాత్రమే ఉంటాయి. ఆ ప్రసంగానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందిగానీ, గవర్నర్ బాధ్యత వహించరు. గవర్నర్ తన స్వంతంగా ఒక్క పదాన్ని కూడా మార్చకూడదు. కాబట్టి, ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగానే చదవకుండా గవర్నర్ ఆర్టికల్ 176కు విరుద్ధంగా వ్యవహరించారు. ఈనెల 9వ తేదీన తమిళనాడు అసెంబ్లీలో శాసనసభ్యులను ఉద్దేశించి సాంప్రదాయంగా చేయాల్సిన తన మొదటి ప్రసంగ పాఠంలో గవర్నర్ ముఖ్యమైన, రాజ్యాంగ ప్రాధాన్యతగల ఒక పేరాను చదవకుండా దాటేయడంతో వివాదం చెలరేగింది. ఆ పేరా తమిళనాడులో రాజకీయ, సాంస్కృతిక ప్రాధాన్యతగల ద్రవిడ నమూనా పాలనను సూచించింది. ప్రస్తుత గవర్నర్‌కు, ద్రవిడ నమూనా పాలన లేదా రాజకీయ లేదా దాని గత సాంస్కృతిక భావనకు ఎలాంటి భావోద్వేగపూరితమైన సంబంధం లేదు. అది ఆయన ఉపన్యాసాలు, పరిశీలనల ద్వారా స్పష్టంగా అర్థవుతుంది. ఇక్కడ సమస్య, ఒక ప్రత్యేకమైన రాజకీయ భావజాలం లేదా సాంస్కృతిక సాంప్రదాయం పట్ల గవర్నర్ ఇష్టాయిష్టాల గురించి కాదు కానీ...రాజ్యాంగ అధికారం తన రాజ్యాంగ సంబంధిత బాధ్యతల్ని నిర్వర్తించే క్రమంలో బాగా స్థిరపడిపోయిన, తప్పనిసరిగా పాటించాల్సిన రాజ్యాంగబద్ధమైన ఆచరణలను ఉల్లంఘిస్తుందా అన్నదే సమస్య.

పూర్తి ప్రసంగం...

రాజ్యాంగం లోని ఆర్టికల్ 176 ప్రకారం, ప్రతి సంవత్సరం శాసనసభ మొదటి సమావేశాన్ని పురస్కరించుకుని శాసనసభ్యులను ఉద్దేశించి గవర్నర్ తప్పకుండా ప్రసంగించి, సమావేశ పిలుపునకు గల కారణాలను వారికి తెలియజేయాలి. ఈ ప్రసంగంలో సూచించబడిన అంశాలను శాసనసభ చర్చించాలని రెండవ నిబంధన చెపుతుంది. ఇక్కడ "ప్రసంగం" అంటే పూర్తి ప్రసంగం. దాటవేయగా పోను మిగిలిన భాగం కాదు. అందువలన, శాసనసభ్యుల ముందు గవర్నర్ చదివేదే పూర్తి ప్రసంగం. దానిలో పేర్కొన్న అంశాలు మొత్తం సభలో సభ్యులందరూ తప్పకుండా చర్చించాలి.ఇక్కడ, గవర్నర్ ప్రసంగంలోని అంశాలు మొత్తం చర్చించడానికి తగిన సమయం కలిగి ఉండే విధంగా మన రాజ్యాంగం శాసనసభకు నిర్దిష్టమైన మార్గదర్శకాలను జారీ చేస్తుంది. ఆర్టికల్ 176 ప్రకారం, గవర్నర్ ప్రసంగం కాకుండా వేరే ఇతర నిర్దిష్టమైన అంశాలను చర్చించడానికి అవసరమైన సమయం కోసం నిబంధనలు రూపొందించాలని రాజ్యాంగం ఎక్కడా చెప్పకపోయిన అంశం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. గవర్నర్ ప్రసంగానికి ఉండే అలాంటి ప్రాధాన్యతను రాజ్యాంగం నొక్కి చెప్తుంది. గవర్నర్ శాసనసభను ఉద్దేశించి ప్రసంగించేందుకు శాసనసభ్యులు హాజరు కావాలని కోరవచ్చని చెప్పే ఆర్టికల్ 175ను పరిగణ లోకి తీసుకుంటే మనకు ఇంకా స్పష్టమవుతుంది. ఆర్టికల్ 175 ప్రకారం తన ప్రసంగానికి హాజరు కావాలని గవర్నర్ కోరే అంశం, ఆర్టికల్ 176 వలె సభ్యులు తప్పనిసరిగా హాజరు కావాల్సిన అంశం కాదు. ఆర్టికల్ 175 ప్రసంగం లోని అంశాలను చర్చించాల్సిన అవసరం లేదు కానీ, ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసిన ప్రసంగంలోని అంశాలపై ఖచ్చితంగా సభలో చర్చ జరగాలి. ఒకే రాజ్యాంగం ప్రకారం జరిగే రెండు ప్రసంగాల మధ్య ఉండే తేడాను మన రాజ్యాంగం కలిగి ఉండడం వెనుక ఉన్న కారణం ఏమంటే ఆర్టికల్ 176 ప్రకారం చేసే ప్రసంగంలో శాసనసభకు జవాబుదారీగా ఉండే ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, దాని కార్యక్రమాల గురించి ఉంటాయి. ఎన్నిక కాబడిన ప్రజాప్రతినిధులకు కార్యనిర్వాహక వర్గం జవాబుదారీగా ఉండడం అనేది పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ముఖ్య సారం. కాబట్టి, ప్రతి సంవత్సరం జరిగే శాసనసభ మొదటి సమావేశంలో శాసన సభ్యులను ఉద్దేశించి గవర్నర్ తప్పకుండా చేసే ప్రసంగం ద్వారా ప్రభుత్వం, ఆ సంవత్సరం తలపెట్టే ప్రధానమైన శాసనసభా కార్యక్రమాలు, గత సంవత్సరం తమ ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్తు అభివృద్ధి కార్యక్రమాల రూపురేఖల వివరాలను తెలియజేస్తుంది. ప్రభుత్వం తన కార్యక్రమాలు, విధానాలను గవర్నర్ ద్వారా శాసనసభకు తెలియజేస్తుంది. ఆ విధంగా ఆర్టికల్ 176 అంత ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది. గవర్నర్ ప్రసంగానికి రాజ్యాంగం అంతటి ప్రాధాన్యత ఇస్తుంటే గవర్నర్ దానిని తిరస్కరిస్తూ...ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను చదవకుండా దాటేసి, తన స్వంత అభిప్రాయాలను జోడించవచ్చా?

ప్రసంగంలోని పేరాలను దాటేయడం అంటే గవర్నర్ ప్రభుత్వ ఆలోచనలను, భావనలను ఆమోదించడం లేదని అర్థం. ఆర్టికల్ 176 ప్రకారం గవర్నర్ చేసే ప్రసంగం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగం అనే విషయం భారత రాజ్యాంగ వ్యవస్థ గురించి ఎరిగిన వారెవరికైనా తెలిసిన విషయమే. ఆ ప్రసంగంలో గవర్నర్ వ్యక్తిగతమైన అంశాలకు తావులేకుండా కేవలం పభుత్వ విధానాలు, కార్యక్రమాలు మాత్రమే ఉంటాయి. ఆ ప్రసంగానికి ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందిగానీ, గవర్నర్ బాధ్యత వహించరు. గవర్నర్ తన స్వంతంగా ఒక్క పదాన్ని కూడా మార్చకూడదు. కాబట్టి, ప్రసంగ పాఠంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగానే చదవకుండా గవర్నర్ ఆర్టికల్ 176కు విరుద్ధంగా వ్యవహరించారు. శాసనసభ్యులు సృష్టించే అలజడి, గందరగోళం కారణంగా గవర్నర్ ప్రసంగ పాఠాన్ని పూర్తిగా చదవలేక పోవడం వేరు. ప్రసంగంలో పేర్కొన్న అంశాలను విభేదించి, తన వ్యక్తిగత అభిప్రాయాలను చేర్చేందుకు రాజ్యాంగం గవర్నర్‌ను అనుమతించదు కాబట్టి ఆయన ప్రసంగంలోని కొన్ని భాగాలను ఉద్దేశ్యపూర్వకంగా దాటేయకూడదు. కొన్ని ప్రతిపక్ష పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాల్లో గవర్నర్ల చర్యలు తరచుగా విమర్శలకు గురవుతున్నాయి. రాష్ట్ర శాసనసభ తీర్మానించిన బిల్లును ఎటూ తేల్చకుండా తొక్కి పట్టడం, రాజ్యాంగం కల్పించిన ఎంపికల (ఆప్షన్స్)పై ఎలాంటి కసరత్తు చేయకపోవడం, మొత్తం శాసనసభ కసరత్తును నిలిపివేయడం అనేది రాజ్యాంగ ఉల్లంఘనే అని స్పష్టం అవుతుంది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసిన బిల్లులను తొక్కిపట్టే అనుమతిని రాజ్యాంగం గవర్నర్‌కు కల్పించలేదు. బిల్లుల ఆమోదం కోసం గవర్నర్లకు ఎలాంటి కాలపరిమితిని నిర్దేశించకపోవడం వల్ల ఆర్టికల్ 200లో ఉన్న ఏ ఎంపికలను పరిగణలోకి తీసుకోకుండా బిల్లును తొక్కి పట్టవచ్చనే భావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. ఇది రాజ్యాంగ నిబంధనలను తప్పుగా అర్థం చేసుకోవడమే అవుతుంది. ఆర్టికల్ 200 ప్రకారం, గవర్నర్ బిల్లుకు ఆమోదం తెలుపవచ్చు. లేదా ఆమోదాన్ని నిలిపివేయవచ్చు. లేదా బిల్లును వెనక్కి తిప్పి పంపవచ్చు. తిప్పి పంపించబడిన బిల్లును ఎలాంటి మార్పులు చేయకుండా మళ్ళీ అసెంబ్లీ తీర్మానం చేస్తే గవర్నర్ ఆ బిల్లును ఆమోదాంచాల్సి ఉంటుంది. కొన్ని సందర్భాల్లో గవర్నర్ ఆ బిల్లును రాష్ట్రపతి పరిశీలన కోసం కూడా పంపవచ్చు. ఆ విధంగా, గవర్నర్ బిల్లులను తొక్కిపట్టి, అసెంబ్లీ చేసే శాసనాల కసరత్తును నిలిపివేయకూడదని ఆర్టికల్ 200 స్పష్టంగా తెలియజేస్తుంది. బ్రిటన్‌లో పార్లమెంటు తీర్మానించిన బిల్లుల ఆమోదాన్ని నిలిపి ఉంచడం రాజ్యాంగ విరుద్ధమైన చర్య.

ఇప్పుడొక బహిరంగ సవాల్ ...

రాజ్యాంగ స్థానాలను ప్రశ్నించడానికి, సవాల్ చేయడానికి చేసిన ప్రయత్నాల కారణంగానే ఈ సమస్యలన్నీ ఉత్పన్నం అవుతున్నాయి. గవర్నర్లు అకస్మాత్తుగా ముఖ్యమంత్రులను, రాష్ట్ర ప్రభుత్వాలను విమర్శించడం మొదలుపెట్టారు. కొందరు గవర్నర్లు ఆఖరికి ముఖ్యమంత్రులపై దాడి చేయడానికి ప్రెస్ కాన్ఫరెన్స్‌లు కూడా నిర్వహిస్తున్నారు. గవర్నర్లకు సంబంధించిన అసంతృప్తి బహిరంగంగా వ్యక్తం అవుతుంది. ఏ నిర్ణయాలు చేయక రాజ్‌భవన్ లలో బిల్లులు కుప్పలు కుప్పలుగా పేరుకొని పోతున్నాయి. షంషేర్ సింగ్ (1974) నుండి నబమ్ రిబియా (2016) వరకు, గవర్నర్లు కేవలం మంత్రిమండలి సలహా సంప్రదింపులపై మాత్రమే తమ బాధ్యతలు నిర్వహించాలని, ఎన్నికైన ప్రభుత్వాన్ని లక్ష్యపెట్టకుండా స్వతంత్రంగా ఎలాంటి కార్యనిర్వాహక అధికారాలను చెలాయించలేరని సుప్రీంకోర్టు పేర్కొంది. "...ఇలా నియమించబడిన వ్యక్తి రాష్ట్ర శాసనసభలను ఏర్పాటు చేసిన ప్రజాప్రతినిధులపై, ముఖ్యమంత్రి నాయకత్వం వహించే మంత్రి మండలి కింద పని చేసే ప్రభుత్వ కార్యనిర్వాహక వర్గంపై అధికారాన్ని చెలాయించకూడద"ని నబమ్ రిబియా కేసులో కోర్టు పేర్కొంది. మనం అనుకుంటున్న విధంగా, రాజ్యాంగం సూత్రబద్దంగానే ఉండాలని భావిస్తే... పూర్తిగా రాజ్యాంగబద్ధమైన గవర్నర్‌గా రాష్ట్రాల పాలనాపరమైన విషయాల్లో జోక్యం చేసుకునే ఎలాంటి అధికారం లేదని బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగ పరిషత్‌లో అన్నారు. మంత్రి మండలి సలహాకు వ్యతిరేకంగా వెళ్లేవిధంగా గవర్నర్లను అనుమతించడం ద్వారా రాష్ట్రంలో ఒక సమాంతర పాలనను సమకూర్చే లక్ష్యం మన రాజ్యాంగానికి లేదని–షంషేర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. మన వ్యవస్థ యొక్క సమగ్రతను కాపాడాలనుకుంటే ఇలాంటి వివేకవంతమైన వ్యాఖ్యానాలను ఆలకించాలి. రాజ్యాంగ అధికారులు ఉద్దేశ్యపూర్వకంగా హద్దులు దాటి, వ్యవస్థను దెబ్బ తీయాలని అనుకుంటే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతుంది.

# 'వేదామృతం'పై రాద్ధాంతమెందుకు?





బ్రహ్మదేవుని చెమట నుంచి గౌడుల మూల పురుషుడైన కౌడిన్యుడు జన్మించాడని పురాణాలు పేర్కొన్నాయి. త్రిమూర్తులు ఆది, అమర, సామవేదాలు చదువుతూ ఆయనపై అక్షింతలు వేస్తుంటే, స్త్రీతో సంబంధం లేకుండా ఆయనకు ఆది గౌడ్, అమర గౌడ్, వేద గౌడ్, విప్రా గౌడ్, పుంగమ గౌడ్ అనే ఐదుగురు కుమారులు జన్మించారని, కౌండిన్య మహర్షి, ఆయన ఐదుగురు కుమారులు దేవతలకు సురా పానీయం సమకూర్చేవారని గౌడ పురాణం చెబుతోంది. నీరా అనేది ఆల్కహాల్ రహిత ప్రకృతిసిద్ధమైన, రోగనిరోధకశక్తిని పెంచే, ఔషధగుణాలున్న ఆరోగ్యపానీయం. ఒకనాడు ఈ అమృతపానీయం సమాజ ఆహార అలవాట్లలో భాగం. కుతుబ్ షాహిల నుండి అసఫ్ జాహీల వరకు అత్యధిక రెవిన్యూ ఈ పానీయం ద్వారా పన్నుల రూపంలో సమకూరేది. బహుళజాతి కంపెనీల శీతలపానీయాలు, లిక్కర్, బీర్ వంటి విషపూరిత మద్యాన్ని మార్కెట్‌లో పెంచి, ప్రజారోగ్యాన్ని కాపాడే నీరాని గత పాలకులు పక్కకుపెట్టే ప్రయత్నం చేస్తున్నప్పుడు 'గౌడ జన గాంధీ' ధర్మబిక్షం ఉద్యమించి గీత వృత్తిని%-- % కాపాడారు, గీత కార్మికులకు భద్రతను కల్పించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ సర్కార్ నీరా విశిష్టతను ప్రపంచానికి చాటింది. అబ్కారి మంత్రి శ్రీనివాస్ గౌడ్ నీరా యూనిట్‌ను ట్యాంక్ బండ్‌పై నెలకొల్పారు. నీరా పానీయానికి వేదామృతం అని పేరు పెట్టడంపై కొంతమంది బ్రాహ్మణులు అభ్యంతరం చెప్పడమే కాక, ఆ పేరు తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వేదం ఎవరి సొత్తు కాదు. వేదాన్ని సమస్త సమాజం ఆవిష్కరించింది. దీనిపై రాద్ధాంతం తగదు. యజ్ఞనిర్వహణ సందర్భంలో సురను వాడేవారు. అందువల్ల, ఆ ఆహార పానీయానికి వేదామృతం అనే పేరు పెడితే తప్పేమిటి? తాటి చెట్టును కలియుగ కల్పవృక్షంగా పేర్కొంటూ, తాళ పత్రాలపై ఆనాటి ఋషులు, కవులు వేదాలు శ్లోకాలు రాశారు. సురా పానీయానికి వేదానికి దగ్గర సంబంధం ఉన్నందునే నీరాకు పర్యాయపదం వేదామృతం.నీరా యూనిట్‌ను ట్యాంక్‌బండుకే పరిమితం చేయకుండా రాష్ట్రంలో ఆల్కహాల్ రహిత సమాజాన్ని నిర్మించడానికి వీలుగా గ్రామాల్లో నీరాకు మార్కెట్ కల్పించి ప్రజలకు అందించాలి. తాటి ఈత వన పెంపకానికి ప్రభుత్వం భూమి కేటాయించాలనే జీవో 560కి 30 ఏళ్లు వయసొచ్చింది. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వచ్చిన జీవోలపైన, వాటి వయసు గురించి మాట్లాడాం కానీ ఇది ఇంకా అమలుకు నోచుకోలేదు. గీత వృత్తిని ఆధునికరించాలి, గీత కార్మికులను ఆదుకోవాలి. గీత కార్మికులకు చెట్లెక్కే యంత్రాలను ఇవ్వాలి. శ్రీలంక, ఫిలిప్పైన్స్, ఇండోనేషియా, మలేషియా వంటివి 'తాడ్ వైన్' తయారుచేసి విదేశాలకు ఎగుమతి చేస్తున్నాయి. కానీ కేంద్రంలోని బిజెపి చేతివృత్తులను, కుల వృత్తులను ధ్వంసం చేస్తున్నది. బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటకలో కల్లు నిషేధించారు. కల్లు మత్తు పానీయం కాదని మహాత్మాగాంధీయే ప్రకటించినా, నేటి పాలకులు%--% కల్లును అంటరానిదానిగా చిత్రీకరించి రద్దు చేయాలని కుట్రలు చేస్తున్నారు. కార్పొరేట్ కౌగిలిలో ఇరుక్కున్న చేతివృత్తులు, కులవృత్తులను నిరంతర పోరాటాల ద్వారా రక్షించుకోవాల్సిన అవసరం సమాజానికి ఉంది.

## జగిత్యాల మున్సిపల్ చైర్మన్ భోగ శ్రావణి పై కౌన్సిలర్లు తిరుగుబాటు...



జగిత్యాల, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి కి వ్యతిరేకంగా అధికార పార్టీకి చెందన కౌన్సిలర్లు పావులు కదుపుతున్నారు. చైర్ పర్సన్ భోగ శ్రావణి పై అవిశ్వాస తీర్మానానికి సిద్ధమవుతున్నారు. చైర్ పర్సన్ భోగ శ్రావణి ని తొలగించాలంటూ కౌన్సిలర్లు సంతకాల సేకరణ చెప్పట్టారు. సంతకాలు చేసిన వారిలో వైస్ చెర్సెన్ గోలి శ్రీనివాస్ గూడ ఉన్నారు. అధికార పార్టీకి చెందిన 38 మంది కౌన్సిలర్లు లో 27 మంది ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను కలిసారు. చైర్ పర్సన్ ను తొలగించాలంటు సంతకాలు చేసిన లేకను ఎమ్మెల్యే డా. సంజయ్ కు అందజేసినారు. భోగ. శ్రావణి నిర్ణయాలు సొంతంగా తీసుకుంటూ బలవంతంగా పార్టిక రుద్దటంతో పాటు పార్టీకి తీవ్ర నష్టం కలుగుతుందని వారు ఆరోపించారు. శ్రావణిని తోలగించుకుంటే అవిశ్వాస తీర్మానం పెడతామని వారు స్పష్టం చేసారు.

## హైదరాబాద్ లో 25 వేలకు అక్రమ కట్టడాలు

హైదరాబాద్, జనవరి 22 : సికింద్రాబాద్ రాంగోపాల్‌పేటలోని డెక్కన్ మాల్ అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం అలెర్ట్ అయింది. ఈ నెల 23న అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జీహెచ్ఎంసీ, ఫైర్ సేఫ్టీ, రెవెన్యూ అధికారులతో మున్సిపల్ శాఖ స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్ భేటీ కానున్నారు. హైదరాబాద్ వాణిజ్య భవనాల నిర్మాణ అనుమతులు, ఫైర్ సేఫ్టీ అనుమతులు, పలు అంశాలపై చర్చించనున్నట్టు అర్వింద్ కుమార్ తెలిపారు. హైదరాబాద్ లో అక్రమ నిర్మాణాలపై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్టు మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. సికింద్రాబాద్ అగ్ని ప్రమాదం జరిగిన భవనం లాంటి బిల్డింగులు నగరంలో సుమారు 25 వేల వరకు ఉండొచ్చన్నారు. హైదరాబాద్ లోని అక్రమ కట్టడాలను రాత్రి రాత్రికి తొలగించలేమన్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అగ్నిప్రమాద ఘటనపై ప్రభుత్వం వెంటనే స్పందించాయన్నారు. డెక్కన్ మాల్ భవనంలో కెమికల్స్ ఉన్నందున మంటలు త్వరగా అదుపులోకి రాలేదన్నారు. డెక్కన్ మాల్ నాణ్యతపై వరంగల్ నిట్ నిపుణుల కమిటీ నివేదిక వచ్చిన తర్వాత చర్యలు తీసుకుంటామని మంత్రి తలసాని తెలిపారు. హైదరాబాద్ అక్రమ భవనాల కట్టడాల విషయంలో ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈనెల 25న కమిటీ సమావేశం జరుగుతుందని చెప్పారు. సికింద్రాబాద్ అగ్ని ప్రమాద ఘటనను అదుపులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వ విభాగాలన్నీ యుద్ధ ప్రాతిపదికన ప్రయత్నించారన్నారు. మంటలు పక్కన ఉన్న బస్తీకి వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకున్నామన్నారు. అగ్ని ప్రమాదానికి గురైన భవనం లాంటివి 25 వేల వరకు హైదరాబాద్ లో ఉండవచ్చన్నారు. అక్రమ కట్టడాల విషయంలో ఉన్నత స్థాయి కమిటీ వేస్తున్నామని వెల్లడించారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ... ఆయన టూరిస్టులా వచ్చి మాట్లాడుతున్నారని విమర్శించారు. డబ్బుల కోసం అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరిస్తున్నారని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతా రాహిత్యం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క భవనాన్ని కూడా క్రమబద్ధీకరించలేదన్నారు. ఈ అంశంపై హైకోర్టు స్టే ఉందన్న విషయం కిషన్‌రెడ్డికి తెలీదా? అని నిలదీశారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఒక్క భవనాన్ని కూడా రెగ్యులరైజ్ చేయలేదన్నారు. భవనాల క్రమబద్ధీకరణపై హైకోర్టు స్టే ఉందన్నారు. హైదరాబాద్ కు కిషన్ రెడ్డి ఒక్క పైసా తెచ్చింది లేదని తలసాని విమర్శించారు. గుజరాత్ లో కూడా వంతెన కూలి 180 మంది మరణించారని, కిషన్ రెడ్డి లాగా తాము రాజకీయాలు చేయలేదన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి ఎనిమిదేళ్లలో రూ.65 వేల కోట్లు కేటాయించామన్నారు. గతంలో జరిగిన అన్ని ప్రమాదాల్లో బాధితులకు పరిహారం అందజేశామని మంత్రి తలసాని గుర్తుచేశారు. బిహార్ కు చెందిన వ్యక్తులు ఇక్కడ ప్రమాదంలో చనిపోతే సీఎం కేసీఆర్ స్వయంగా ఆ రాష్ట్రానికి వెళ్లి ఎక్స్‌గ్రేషియా చెక్కులు అందించారన్నారు.

## హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదం.. భయాందోళనలో ప్రజలు

హైదరాబాద్: సికింద్రాబాద్ డెక్కన్ కాంప్లెక్స్‌లో అగ్నిప్రమాదం ఘటనను మరువక ముందే.. హకీంపేటలో అగ్నిప్రమాదం జరిగింది. సాలార్?జంగ్ బ్రిడ్జి ఏరియాలో వెల్డింగ్ వర్క్‌షాప్‌లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎల్పీజీ సిలిండర్ల నుంచి చిన్న సిలిండర్లలో గ్యాస్ నింపుతుండగా ప్రమాదం జరిగినట్లు చెబుతున్నారు. వెంటనే అప్రమత్తమైన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చింది. నగరంలో వరుస అగ్నిప్రమాదాలతో ప్రజలు వణికిపోతున్నారు. మరోవైపు డెక్కన్ కాంప్లెక్స్ అగ్నిప్రమాదంలో భవనంలోపల చిక్కుకుపోయిన ముగ్గురు యువకులు బూడిదైనట్లు పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారులు నిర్ధారించారు. రెండో అంతస్తులో ఇద్దరు, మొదటి అంతస్తులో ఒకరు చనిపోయినట్లు ఆనవాళ్లలన్న విషయాన్ని శుక్రవారం డ్రోన్ల ద్వారా గుర్తించిన విషయం తెలిసిందే. శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో.. మొదటి అంతస్తు లిఫ్టు వద్ద ఓ యువకుడి పుర్రె, వెన్నెముక, ఎముకలు, బూడిదను సేకరించారు. అనంతరం ఆ అస్థికలను గాంధీ మార్చురీకి తరలించారు. రెండో అంతస్తుకు వెళ్లేందుకు వీలుపడడం లేదని, భవనం, గోడలు ఇంకా వేడిగా ఉన్నాయని అగ్నిమాపక శాఖ సిబ్బంది చెబుతున్నారు. ఆ వేడికి డ్రోన్లను పంపడం కూడా సాధ్యపడదని పేర్కొంటున్నారు. ప్రస్తుతం స్వాధీనం చేసుకున్న అస్థికలు ఒక్కరివేనా? లేక ఇద్దరివా? అనే సందేహాలను క్లూస్‌టీం అధికారులు వ్యక్తం చేస్తున్నారు.

## నంది వనపర్తి నుండి ఘనంగా ప్రారంభమైన ప్రగతి నివేదన యాత్ర

### సుమారు 70 రోజులు కొనసాగనున్న ప్రగతి నివేదన యాత్ర









ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 22 ప్రజాపాలన ప్రతినిధి :తన తల్లిదండ్రులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ముకుందమ్మ గార్ల ఆశీర్వాదం తీసుకోని.. ప్రగతి నివేదన యాత్రకు బయలుదేరిన బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. ఆదివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం యాచారం మండలంలోనినందివనపర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ నందీశ్వర స్వామి ఆలయంలో నందీశ్వరుడికి కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారి ఆశీస్సులతో ప్రగతి నివేదన యాత్ర ను ప్రారంభించిన మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి).ప్రగతి నివేదన యాత్ర ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ . అనంతరం ఎమ్మెల్యే శంఖం ఊది పాదయాత్రను ప్రారంభించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి వివిధ మండలాలు, మున్సిపల్, గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొని బంటి ప్రగతి నివేదన యాత్ర ఏ ఆటంకం జరగకుండా సజావుగా కొనసాగాలనిమంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించారు. వేదిక పైన ఆసీనులైన వివిధ పదవులలో పనిచేస్తున్న ప్రజా ప్రతినిధులు, ఎంపిపి లు,ఎంపీటీసీలు, జెడ్పిటిసిలు,వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం, సర్పంచులు, కౌన్సిలర్లు, యువజన, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు తమదైన శైలిలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నియోజకవర్గానికి చేసిన అభివృద్ధిని, సేవలను కొనియాడుతూ ప్రజాసంక్షేమ పథకాలను ఒకొక్కకటిగా వివరించడం జరిగింది. అనంతరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ టీఆరెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గ అభివృద్ధికి 2391 కోట్ల నిధులు తెచ్చి వివిధ విభాగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అభివృద్ధి కొరకు ధనం ఎంత వెచ్చించారో గ్రామాల వారీగా సభాముఖంగా చదివి వినిపించడం జరిగింది.నేడు మీ అందరి ఆశీస్సులతో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ప్రగతి నివేదన యాత్ర నంది వనపర్తి నుండి కొనసాగిస్తున్నారని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ టిఆర్ఎస్ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా ఫలాలు అందాయో ఒకటి ఒకటిగా వివరిస్తూ మిగిలిపోయిన పనులు ఏమైనా ఉంటే బంటి బాబు దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యేతో చర్చించి ఆ సమస్యలను సత్వరవే పరిష్కరిస్తారని సభాముఖంగా సత్తు వెంకటరమణారెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి అధికారంలోకి వచ్చాక రైతుబంధు,రైతు భీమా,24 గంటలకరెంటు, సకాలంలో ఎరువులు, విత్తనాలు,వ్యవసాయ అనుబంధ గొర్రెలు, చేపలు, సాగునీటి ప్రాజెక్టులు, అన్నం పెట్టె రైతన్నను రాజును చేసి, దండుగన్న వ్యవసాయాన్ని పండుగలా మార్చి.మునలవ్వ, తాతలకు ఆసరాగా నిలిచి,దివ్యాంగులను వాళ్ళ కాళ్లపై నిలబెట్టింది, ఒంటరి మహిళకు భరోసానిచ్చింది.నేత, గీత, బీడీ కార్మికులకు బాసటగా నిలిచింది,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులలో ధైర్యాన్ని నింపింది, వితంతు మహిళకు అండగా నిలిచి, పేదల వైద్యానికి పెద్దదిక్కయ్యి,32 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి,మరో 50 వేల ఉద్యోగాలను మళ్ళీ భర్తీ చేయాలని, టి.ఎస్.ఐపాస్ 5 పేనీలు తెచ్చింది.18 లక్షల కొలువులు ప్రైవేట్ రంగంలో తెచ్చింది. కుల సంఘాలకు ఆత్మగౌరవ భవనాలనిచ్చింది. కులవృత్తులను పెంచి పోషించింది. గ్రామగ్రామానికి అందమైన రోడ్లు వేసి,ఇంటింటికీ శుభ్రమైన మంచినీరు,పల్లె ప్రకృతి వనాలు పెట్టి, పెంట కుప్పల తిప్పలు తప్పించి, ఇంటింటికి చెత్త ట్రాక్టర్, అడుగడుగునా పచ్చనైన చెట్లను పెంచి, పల్లెలను, పట్టణాలను అందంగా తీర్చిదిద్ది, దళిత బంధు వెలుగులు పంచిన మన కారు గుర్తు ఆశాలకు, అంగవ్వాడీలకు అండగా నిలిచింది. హొంగార్డుల కు విలువలను పెంచిందని, కాంట్రాక్టు ఉద్యోగుల కంటనీరు తుడిచిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పి.ఆర్.సి.లు ఇచ్చి, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి తెలంగాణ ప్రజల జీవితాల్లో పండుగ తెచ్చిందని, నియోజకవర్గానికి ఎన్నో రకాల కంపెనీలు వస్తున్నాయని ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆయన అన్నారు.తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం చిత్త శుద్దితో కృషి చేసి,అభివృద్ధి, సంక్షేమాన్ని భారత దేశ వ్యాపితంగా విస్తరింపజేయడానికి బీఆర్ ఎస్ సంకల్పించిందన్నారు. విద్వేష, విషపూరిత రాజకీయాలకు విరుగుడుగా గులాబీ జెండా ఎత్తుదామని, ఈ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడానికే ఈప్రగతి నివేదన యాత్ర. అని సత్తు వివరించారు. మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి (బంటి) విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సారధ్యంలో పల్లెపల్లెనా సాధించిన పురోగతిని వివరించడంతోపాటు, ఇంకా చేయవలసిన పనులను గుర్తించి ప్రజల ద్వారా వినతులు స్వీకరించి ఎమ్మెల్యేకు చేరవేసి ప్రభుత్వం ద్వారా వాటిని పరిష్కరించే చిరు ప్రయత్నమే ఈ పాదయాత్ర అని, ఈ పాదయాత్రలో తమ వెంట ప్రజలందరూ కలిసివచ్చి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు,

## రాష్ట్రాన్ని పరిపాలించలేని వారు కేంద్రాన్ని పరిపాలిస్తారా..?: వైయస్సార్ టిపి మండల నాయకుల డిమాండ్



బోనకల్, జనవరి 22 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని వైయస్సార్ టిపి నాయకులు మధిర నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి ఉమ్మడి రాష్ట్రాలుగా ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులు, నిరుద్యోగులకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరిని ఆదుకొని రెండు రాష్ట్రాలని ఏకధాటిగా పరిపాలించిన వై యస్ అర్ అని, రైతు రుణమాఫీ ఆలస్యం చేయకుండా సంతకం చేసిన మహానీయుడు వైయస్సార్ అని, బీఎస్సీ నర్సింగ్ చేసిన విద్యార్థులకు రెండవ డాక్టర్ గా గుర్తింపు పొందిన ఉద్యోగాలు కల్పించారనీ, కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని వదిలిపెట్టి టిఆర్ఎస్ పార్టీనీ బి ఆర్ ఎస్ గా ఏర్పాటు చేసి పేద ప్రజల నోట్లో మన్ను పోస్తున్నాడనీ, దళితులకు మూడు ఎకరాల భూమి అని, దళితులకు దళిత బందు అని, ఇల్లు లేని ప్రతి పేదవారికి డబల్ బెడ్ రూమ్ అని పేద ప్రజలను మోసం చేస్తున్నాడని, ఇంతవరకు ఏమీ లేవనీ, ప్రతి బతుకమ్మ పండుగ ఎప్పుడు ఏడు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తాననీ మోసం చేస్తూ, సంక్రాంతి పండగకు ఏడు రకాల నిత్యవసర సరుకులు ఇస్తానని చెప్పి అవి లేకుండా చేసి ఖమ్మంలో పెద్ద బహిరంగ సభ ఏర్పాటు చేసి కోట్ల రూపాయల ఖర్చు పెట్టి మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులను తీసుకువచ్చి కంటి వెలుగు ప్రోగ్రాం అని వారిని మోసం చేశాడనీ ప్రభుత్వంపై మండిపడ్డారు.ఇలాంటి వారిని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని, వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మని ఘన విజయంతో గెలిపించి అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, తన తండ్రి చేసిన ప్రతి పనిని అంతకంటే రెండంతల చేస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ మధిర నియోజకవర్గం అధికార ప్రతినిధి వర్రీ మరియదాసు, వైయస్సార్ టిపి బోనకల్ మండల నాయకులు ఇరుగు జనేషు, మండల యూత్ అధ్యక్షుడు మంద నాగరాజ్, మండల ఉపాధ్యక్షుడు ఎస్ డి సైదా బాబు, మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్, ఆళ్ళపాడు గ్రామ అధ్యక్షుడు కందుల వెంకయ్య, ముష్టికుంట గ్రామ అధ్యక్షుడు ఎస్కె ఎర్ర మౌలాలి పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం: పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజా పాలన : మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. ఆదివారం పరిగి మున్సిపల్ కేంద్రంలో 4వ వార్డు వేంకటేశ్వర కాలనీలో నూతనంగా నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు.

**జూలపల్లిలో దగ్ధమైన గుడిసెల యజమానులకు ఆర్థిక సహకారం :**
మహమ్మదాబాద్ మండలం జూలపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు 3గుడిసెలు పూర్తిగా కాలిపోవడంతో ప్రభుత్వం నుంచి సహకారం అందిస్తాం అని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. రూ.15000 లు తక్షణ ఆర్థిక సహాయం కింద అందజేశారు.

**కుటుంబానికి అండగా ఉంటాం :**
కుల్కచర్ల మండలం గండి చెరువు తండాలో జరుపుల శంకర్ కుమార్తె అంబిక న్యుమోనియా వ్యాధితో బాధపడుతూ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబంలో ఒకరికి ఔట్సోర్సింగ్ ఉద్యోగ అవకాశం కల్పిస్తానని పరిగి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

**ప్రజా సేవే ప్రథమ లక్ష్యం :**
మహమ్మదాబాద్ మండలం నంచర్ల ఎక్స్ రోడ్ లో పాత బస్టాండు ను పర్యీలించి, ఆధునీకరించి ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా బస్టాండ్ వాడుకలోకి తీసుకురావాలని మండల నాయకులకు, ఆర్టీసీ అధికారులకు సూచించారు.

**ఒకరికి ఒకరు సహకారం కోసమే యూనియన్ లు :**
పూడూరు మండల కేంద్రంలో ఆటో యూనియన్ నూతన కమిటీని ఎన్నుకోవడంతో వారికి శుభాకాంక్షలు తెలిపారు. గుర్తింపు కార్డులు అందజేసిన పరిగి ఎమ్మెల్యే.

**విజేతలకు బహుమతుల ప్రదానం :**
పరిగి మండలం మాదారం గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని, విజేతలకు చేవెళ్ల ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి తో కలిసి బహుమతులు ప్రదానం చేశారు.



ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సింగిల్ విండో వైస్ చైర్మన్ భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వారాల రవి, కాలనీ వాసులు, జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు రాజ్ కుమార్ రెడ్డి, రామచంద్రా రెడ్డి, గ్రామ సర్పంచ్ కిరణ్ కుమార్ రెడ్డి,గ్రామ నాయకులు, జెడ్పీటీసీ కే రాందాస్ నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ హరికృష్ణ, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రాజు, పరిగి మండల విద్యా అధికారి హరిచంద్ర, గ్రామ నాయకులు, జెడ్పీటీసీ మేఘమాల ప్రభాకర్ గుప్తా, ఆటో యూనియన్ అధ్యక్షులు రఫిక్, ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నంలో బిజెపి శక్తి కేంద్రాల సమావేశం



శంకరపట్నం జనవరి 22 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఆదివారము శంకరపట్నం బిజెపి శక్తి కేంద్రాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మాడ వెంకటరెడ్డి, గడ్డం నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం నాగరాజు మాట్లాడుతూ బూత్ స్థాయి కార్యకర్తలు బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు దండు కొమురయ్య బిజెపి జనరల్ సెక్రెటరీ దాసరపు నరేందర్ మండల ఉపాధ్యక్షులు సుదుగోని శ్రీనివాస్ జన పట్ల రాజిరెడ్డి అర్జున్ మండల కార్యదర్శి మీస బీరయ్య, రాజేందర్, మండల కోశాధికారి చింతి రెడ్డి మల్లారెడ్డి, ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడ గౌరవేణి శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బొడిగె నరేష్ , ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు కనకం సాగర్ , ఎస్టి మోర్చా మండల అధ్యక్షుడు బిజిలి సారయ్య, సోషల్ మీడియా కన్వీనర్ చుక్కల శ్రీకాంత్, మండల్ నాయకులు ఇంద్రసేనారెడ్డి, పల్లె శివారెడ్డి, బోడ తిరుపతిరెడ్డి, రంజిత్ , గొలుపెల్లి శ్రీనివాస్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ నియామకం



శంకరపట్నం జనవరి 22 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు గొట్టే అర్జున్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామ శాఖను నియమించారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ధర్మారం గ్రామ శాఖ అధ్యక్షుడిగా దేవునూరి అశోక్, గౌరవా అద్యక్షుడిగా బూర్తుల సదయ్య, ఉపాధ్యక్షుడు బూర్తుల రాజు, తాళ్లపెల్లి కిరణ్, ప్రదానకార్యదర్శిగా దేవునూరి అనిల్, కార్యదర్శులుగా తాళ్లపెల్లి వినయ్, రెడ్డి కుమార్, కోశాదికారిగా ఎల్కపల్లి కార్తీక్, సంయుక్త కార్యదర్శులుగా గాజుల కొండల్, నునే మహేందర్, ప్రచారకార్యదర్శులుగా దేవునూరి ప్రశాంత్, గాజుల హరీష్ , కార్యవర్గసభలుగా దేవునూరి అనిల్, సాయితేజ, సిద్ధూ, నవీన్, టింకూ, బర్తులా త్రిలక్షిత్, జంగం రాజేందర్, కొంకటి అశోక్, తాళ్లపెల్లి అశోక్, సలహదారులుగ దేవునూరి కొమురయ్య, ఎల్కపల్లి సుధీర్ ని నియమిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమారస్వామి ప్రకటించాడు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గరిగే ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని ఈ సంఘం దేశంలోని 24 రాష్ట్రాల్లో విస్తరించి ఉందని, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ఐక్యతకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూర్తుల సదానందం, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబాలపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు సముద్రాల సదానందం, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాలి

**వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**



వికారాబాద్ బ్యూరో 22 జనవరి ప్రజా పాలన : చదువుకున్న యువత రాజకీయాలకు రావాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. ఆదివారం ముంబాయికి చెందిన వినాయక్ గణేష్ వాజ్ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ %ం% సైన్స్ కామర్స్ కళాశాలకు చెందిన 3 ప్రొఫెసర్స్, 30 మంది స్టుడెంట్స్ వారి విద్యాభ్యాసంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని 119 మంది ఎమ్మెల్యేల్లో ఏదో ఒక ఒక ఎమ్మెల్యే తో ఇంటర్వ్యూ చేయాలని ఉండగా, వారు వికారాబాద్ ఎమ్మెల్యే కావాలని కోరారు. వారికి అవకాశం ఇచ్చి వారితో ఇంటర్వ్యూలో పాల్గొన్న, వికారాబాద్ జిల్లా, భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల గురుంచి వివరించామని స్పష్టం చేశారు. దేశంలోని సకల జనులకు సంపూర్ణ సంక్షేమం అందించాలనే సంకల్పంతోనే కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్ పార్టీగా మార్చడం జరిగిందన్నారు. విద్యార్థులు ఎమ్మెల్యేను వారి కళాశాలకు రావాలని కోరారని చెప్పారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అవకాశం చూసుకుని రావడానికి ప్రయత్నం చేస్తానన్నారు.

## ముగ్గుల పోటీలలో గెలుపొందిన సోదరీమణులను సన్మానించిన కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఏవీ గ్రౌండ్లో నిర్వహించిన మెగా ముగ్గుల పోటీల్లో 25వ డివిజన్ నుండి పాల్గొని బహుమతులు గెలుచుకున్న మహిళ సోదరీమణులను స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. అదే విధంగా డివిజన్ నుండి ముగ్గుల పోటీల్లో పాల్గొన్న 75 మంది మహిళ సోదరీమణులకు పార్టిసిపేషన్ బహుమతులను కార్పొరేటర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో 25వ డివిజన్ మహిళ అధ్యక్షురాలు మంజుల, మహిళలు రాజేశ్వరి, లక్ష్మీ, నళిని, రజిత, గీత, కాలనీ ల అధ్యక్షకార్యదర్శులు రవీందర్ చారి, హరిందర్ యాదవ్, సత్యనారాయణ, మహేందర్,మధు, రాజు, తిరుమలేష్, కాలనీల మహిళలు,పెద్దలు పాల్గొన్నారు.

## వేములకుర్తి గ్రామంలో చిన్నారులకు ఉచిత వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): మండలంలోని వేములకుర్తి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర పిల్లల హాస్పిటల్ మెట్పల్లి వారి డాక్టర్ గంగాసాగర్ ఆధ్వర్యంలో పి.ఎం.పి మరియు ఆర్.ఎం.పి మండల్ ప్రెసిడెంట్ మరియు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పెంట లింబాద్రి అధ్యక్షతన తన క్లినిక్ లో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగసాగర్ చే పిల్లలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెంట లింబాద్రి మాట్లాడుతూ గ్రామంలో చిన్న పిల్లలు తరచుగా అనారోగ్యానికి గురి అవుతున్నారని పిల్లలకు అన్ని ఆరోగ్య సమస్యల నుంచి నివారణ చేకూర్చాలని ఈ శిబిరం జరిగిందని ఈ వైద్య శిబిరానికి వచ్చి పిల్లల ఆరోగ సమస్యలని తెలుసుకొని తగిన చికిత్స అందించిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగా సాగర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ శిబిరంలోకి వైద్యానికి వచ్చిన 350 పైగా పిల్లల ఆరోగ్య సమస్యలను తెలుసుకొని ఉచితంగా మందులు పంపిణీ చేశారు అనంతరం పెంట లింబాద్రిని గ్రామ ప్రజలు అభినందించారు.

## షెడ్యూల్ తెగల రాష్ట్ర కల్చరల్ కన్వీనర్‌గా గంగాధర్ నాయక్



రాయికల్, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలంలోని వడ్డె లింగాపూర్ గ్రామానికి చెందిన ఉద్యమ సామాజిక బంజారా రచయిత గాయకులు భూక్య గంగాధర్ నాయక్ గారిని షెడ్యూల్ తెగల సంఘం వ్యవస్థాపకులు అధ్యక్షులు ప్రొఫెసర్ నునావత్ దేవదాస్ నాయక్ రాష్ట్ర షెడ్యూల్ తెగల సంఘం సంస్కృతిక శాఖ ఇన్చార్జిగా బంజారా గాయకులు గంగాధర్ నాయక్ నునియమించడం జరిగింది. అలాగే గంగాధర్ నాయక్ ఎన్నో సామాజిక గీతాలు తెలంగాణ ఉద్యమంలో అనేక పాటలు ధూంధాములు చేసి బంజార జాతి చైతన్యం కోసం ఎల్లవేళల పాటుపడుతున్న తనకి గుర్తించి ఈ యొక్క బాధ్యత ఇవ్వడం జరిగింది. దానితో పాటుగా రాష్ట్ర షెడ్యూల్ తెగల సంఘం నాయకులు ప్రత్యేకంగా అభినందించారు.

## పట్టించుకోని విద్యుత్ అధికారులు



రాయికల్, జనవరి 22 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రెండు సంవత్సరాలుగా విద్యుత్ వైర్లు చాలా కిందికి ఉండడంతో పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలియజేయడం జరిగింది,కానీ ఏ విద్యుత్ అధికారి కూడా స్పందించడం లేదని రైతులకి ప్రమాదం జరిగితే ఎవరిది బాధ్యత అని రైతు ఐక్య వేదిక మండలం నాయకుడు ఏలేటి జలంధర్ రెడ్డి ప్రశ్నించారు, ఎన్నిసార్లు విద్యుత్ అధికారులకు చెప్పిన ఈ సమస్యపై స్పందించకపోవడంపై వివరణ చెప్పవలసిందిగా కోరుతూ,ఇప్పటికైనా విద్యుత్ వైర్లను సరిచేయాలని విద్యుత్తు అధికారులనుఆయన కోరారు.

## క్రీడలు మానసిక శరీరక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి:

## క్రికెట్ కిట్ డ్రెస్‌లు పంపిణీ చేసిన జడ్పిటిసి



చేవెళ్ల జనవరి22,(ప్రజాపాలన):చేవెళ్ల మండల కేంద్రంలో క్రీడాకారులకు క్రికెట్ కిట్ మరియు క్రికెట్ డ్రెస్ లను తన వంతు సహాయంగా చేవెళ్ల జెడ్పిటిసి సభ్యులు మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....యువకులందరూ మంచి క్రీడా స్ఫూర్తితో ఆటల్లో రాణించాలని ప్రతి యువకుడు మంచి ఆటగాడిగా ఎదగాలని కోరుకుంటున్నానని అందరూ ఆటల్లో విజయం సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామ బంజార సంఘం కార్యవర్గం ఎన్నిక



జన్నారం, జనవరి 22, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం చింతగూడ గ్రామ బంజారా సంఘం కార్యవర్గన్ని ఆదివారం ఆ సంఘ నాయకులు ఎన్నుకొన్నారు. బంజారా సంఘం అధ్యక్షులుగా లకావత్ సుధాకర్ నాయక్, ఉపాధ్యక్షులు లకావత్ సీతారాం నాయక్,బానావత్ నీలయ్య నాయక్,ప్రధాన కార్యదర్శి బాదావత్ రాజ్యు నాయక్,అజ్మీరా బద్రి నాయక్,కోశాధికారి బానావత్ రవి నాయక్, ప్రచార కార్యదర్శి : బానావత్ నీలయ్య నాయక్,లకావత్ బాలు నాయక్, సలహాదారులు బంజారా సమాజ్ ఎన్నికయ్యారు.. ఎన్నికైన కార్యవర్గం మాట్లాడుతూ ఆ సంఘాన్ని ముందుకు తీసుకు వెళ్లడానికి తమ వంతు సహకారం చేస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుత్ వినియోదారులపై మోపుతున్న ఏసీడీలను రద్దు చేయాలి

**సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**



బోనకల్, జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి 1: ప్రజలపై మోపుతున్న అడిషినల్ కనజంషన్ డిపాజిట్ ఛార్జీలు (ఏసిడి)లను రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోడ్ డెవలప్మెంట్ పేరిట గత ఏడాది డబుల్, త్రిబుల్ బిల్లులు వసూలు చేశారన్నారు. ప్రతి నెల రూ.500 వచ్చే బిల్లు ఏసిడిల పేరిట రూ.1500, రూ.2 వేలు బిల్లులు వచ్చాయన్నారు. సామాన్యులు వీటిని చెల్లించడం కోసం అప్పులు చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా బిల్లులు వేయడం, అంతా లెక్క ప్రకారమే జరిగిందని బిల్లు కట్టకపోతే కరెంటు కట్ చేస్తామంటూ హెచ్చరికలు చేసే విద్యుత్ శాఖ ఇప్పుడు ఎసిడిపేరిట ముక్కు పిండి వసూలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఏసిడి ఛార్జీలపై దృష్టిసారించి వినియోగదారునిపై భారాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏఐటియూసి మండల నాయకులు సాధనపల్లి అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.


# ప్రజాపాలన

**జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.**

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |

## రాథోడ్ రమేష్‌కు ఘన స్వాగతం పలికిన మురిమడుగు గ్రామస్తులు



జన్నారం, జనవరి 22, ప్రజాపాలన: మండలంలోని మురిమడుగు గ్రామంలో కడప గడపకు వెళ్లి బీజేపీ ప్రజాగోస భరోస యాత్రలో భాగంగా ఆదివారం రమేష్ రాథోడ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ప్రజల్లో తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామంలో యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. మురిమడుగులో ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలను చైతన్య పరిచారు. ఈ కార్యక్రమంలో బుర్ర గడ్డ జగన్, పవన్, బీజేపీ మండల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గణపురం ప్రసాద్



చేవెళ్ల నియోజకవర్గం:(ప్రజాపాలన): యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉదయం 11 గంటలకు నవాబ్ పేట్ మండల కేంద్రం లో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గణపురం ప్రసాద్ ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.మండలంలో ని వివిధ గ్రామాల్లో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమాన్ని గూర్చి విశ్లేషించడం జరిగింది. దాదాపు 75% బూత్ లు పూర్తయింది. మిగతా గ్రామాల్లో ఏ విధంగా చేయాలనే దాని గురించి చర్చించి మండల యువజన నాయకులకు తెలియజేయడం జరిగింది.పార్టీ కార్యక్రమాల లో పాల్గొన్నాని వారి ని పని చేయని పదవుల నుండి తీసివేసి వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇస్తామని ఈ సందర్భంగా అన్నారు.యువజన కాంగ్రెస్ నాయకులు ఆక్టివ్ గా పని చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు శివ ప్రసాద్, లక్ష్మణ్,శేకర్, ప్రధాన కార్యదర్శిలు పాండురంగారెడ్డి, ప్రసాద్ కార్యదర్శులు మల్కయ్య,రాజేష్, సోషల్ మీడియా కన్వీనర్ బాల్రాజ్,నవీన్ కుమార్,వెంకటేష్ శ్రీనివాస్,శివ,రాజు,విజయ్,అనిల్,ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు...

## గీత కార్మికుల సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



చేవెళ్ల జనవరి 22, (ప్రజపాలన ): చేవెళ్ల మండల కేంద్రంలోని లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయం ఆవరణంలో తెలంగాణ రాష్ట్ర గీత పనివారుల సంఘం 2023 నూతన క్యాలెండర్ ను ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గీత పనివార్లకు తెలంగాణ ప్రభుత్వం ఇన్సూరెన్స్ కల్పించాలని 55 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికుడికి ప్రతినెల మూడు వేల ఇవ్వాలని ప్రభుత్వ భూములలో గీత పని వాళ్లకు ఈత మొక్కలు పెంచుకునే విధంగాప్రభుత్వం ప్రభుత్వం జీవనోపాధి కల్పించాలని తెలిపారు. అదేవిధంగా గీత పని వాళ్ళ సంఘం లో ఉన్నటువంటి ప్రతి గీత కార్మికుడు సంఘాన్ని బలోపేతం చేసుకోవాలని అదేవిధంగా సర్దార్ పాపన్న, ధర్మ బిక్షం గౌడ్, ప్రతాప్ లింగం గౌడ్ గారు ల విగ్రహాలను చేవెళ్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసుకోవాలని ఆయన గీత పని వాళ్ళ సంఘానికి సూచించారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ప్రభు లింగం టిపిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ కేసారం గ్రామ సర్పంచి రమేష్ గౌడ్ గీత పాణివాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ గౌడ్ ప్రభాకర్ గౌడ్ మల్లేష్ పాండు యాదవ్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి పాల్గొన్నారు

## కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జిని కలిసిన కొత్త కురుమ శివకుమార్



ఇబ్రహీంపట్నం జనవరి తేదీ 22 ప్రజాపాలన ప్రతి నిధి: ఆదివారం రోజున గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు ఠాక్రే కి కలిసి పుష్పగుచం అందించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ సమస్యలను మన ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ టీపీసీసీ సెక్రెటరీ కొత్తకుర్మ శివకుమార్ లెటర్ ద్వారా ఇవ్వడం జరిగిందిపై వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోయితం కావాలని ఆయన తెలిపారు,

## కడెం ప్రాజెక్టు రైతులకు రబి పంటలకు నీరు అందించాలి: సిపిఐ నాయకులు మామిడి విజయ్



జన్నారం, జనవరి 22, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఆయకట్టు కింద పంటపొలాల కు రాబి పంటకు నీరు అందించాలని మంచిర్యాల జిల్లా జన్నారం మండల సిపిఐ నాయకులు మామిడి విజయ్ డిమాండ్ చేశారు . ఈమేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడెం ఆయకట్టు కు సంబంధించిన జన్నారం, దండేపెల్లి మండలాల రైతులు ఏసంగి పంటకోసం సాగు నీటి సమస్య ను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని కలమడుగు గోదావరి ప్రాంతంలో ని నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా జన్నారం మండల రైతులకు అందించినట్లయితే ఈప్రాంత రైతులు రెండు పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని అన్నారు. సాగునీరు లేకా వందల ఎకరాలు బీడుభూములుగా నిరుపయోగంగా ఉన్నా యని తెలిపారు. సాగునీటి సమస్యలు పరిష్కారం చేసినట్లయితే వందల ఎకరాలు పంటపొలాలు గా మారడంతో పాటు వేసవిలో చల్లని వాతావరణం , రైతులకు, రైతుకూలీలకు ఉపాధి తోపాటు ఆహార కొరత నివారణకు కృషి చేసినట్లు అవుతుందని తెలిపారు. అదేవిధంగా కడెం ప్రాజెక్టు నుండి మొదలుకొని వచ్చేటటువంటి ఎడమ కాలువ వెడల్పు సోరంగాలను పూర్తి చేయాలని తెలిపారు. కడెం కెనాల్ 13 డిస్ట్రిబ్యూటర్ దేవుని గూడా నుండి ధర్మారం ఇప్పలపల్లి వరకు లైనింగ్ పనులు మరమ్మత్తులు తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.

## ఎన్జీవో శ్రీనివాస్ కి జనయేత్రి ఫౌండేషన్ అరుదైనగౌరవం



తల్లాడ, జనవరి 22 (ప్రజా పాలన న్యూస్): నల్గొండ జిల్లా మిర్యాలగూడ యస్ వి గార్డెన్ పంక్షన్ హల్ కల్యాణ మండపం నందు ఆదివారం జనయేత్రి ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్, యమ్,డి, మునీర్ వారు టీమ్ సభ్యులు ఆధ్వర్యంలో ఘన సత్కారా సన్మాన ప్రసంశ పత్ర%శీ% అందించారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామ నివాసి యన్ జీ వో మా రత్నమ్మ స్వచ్ఛంద సేవా సొసైటీ నిర్వాహకులు ఇశ్నపల్లి శ్రీనివాస్ చేస్తున్న సేవలు గుర్తించి కొనియాడి అభినందించి సత్కరించడ%శీ% జరిగింది. ఎన్ జీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఏన్కూరు మండలం కొత్తమేడేపల్లి గ్రామస్తూలకు,పలు కోయ గిరిజనులకు, బాటచారులకు, యాచకులకు ,దాతల సహాయ సహకరాలతో నాకు తోచిన సాయం నేనూ చేస్తున్న మీరూ మీకు తోచిన సహాయం మీరూ చేస్తారని ఆశిస్తూ ఈ అరుదైన గౌరవం గుర్తింపు ఇచ్చిన జనయేత్రి ఫౌండేషన్ సంస్థ వారికి కృతజ్ఞతాభినందనలు తెలిపిన శ్రీనివాస్.ఈ కార్యక్రమంలో మునీర్, సంపత్ కుమార్, సింధూ తపస్వీ, సైయ్యద్ మొయినుద్దీన్, వాసు వన్స్ మోర్, పల్లే కిశోర్ కుమార్,ఆర్ కె,సంగెపు రామ కృష్ణ, అభినవ కుమార్,తదితరులు పాల్గొని శ్రీనివాస్ కి ధన్యవాదాలు తెలిపారు.

# మతోన్మాద శక్తుల పట్ల ప్రజల ప్రమాదంగా ఉండాలి: పోతినేని

మధిర జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు స్థానిక మార్కెట్ యార్డులో సిపిఎం పార్టీ జనరల్ బాడీ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పోతినేని సుదర్శన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశంలో రాష్ట్రంలో మతోన్మాద శక్తులు పెరుగుతున్నాయని దీని ద్వారా ప్రజలకు నష్టమని దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక మార్కెట్ యార్డ్ నందు మధిర పట్టణ మండల కమిటీల, పార్టీ సభ్యులతో జనరల్ బాడ సమావేశం మధిర పట్టణ కార్యదర్శి మండల ఫణీంద్ర కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతుందని, రైతులకు, కార్మికులకు, వ్యతిరేకంగా చట్టాలను తీసుకొచ్చి అమలు పరచాలని చూస్తుందన్నారు. బిజెపి రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని కార్పొరేట్ సంస్థలకు విచ్చలవిడిగా అమ్మి వేస్తుందన్నారు. కార్పొరేట్ సంస్థలను పెంచి పోషిస్తూ, వ్యవసాయ రంగాన్ని కూడా దివాలా తీయాలని ప్రయత్నాన్ని రైతు సంఘం నాయకులు, రైతులు, సంవత్సరం పాటు పోరాడి రైతులకు వ్యతిరేకంగా ఉన్న చట్టాలను వెనక్కి నెట్టు కలిగారు. బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత దేశం అప్పు డబల్ గా పెరిగిందని, దీని ద్వారా అదా నీ అభాని లాంటి కొంతమంది ఆస్తులు విపరీతంగా పెరిగి, సామాన్య ప్రజల జీవనోపాధి మాత్రం గణనాయంగా తగ్గింది అన్నారు. బిజెపి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆస్తులను బడా కాంట్రాక్టర్లుకు అప్పుచెప్పాలని ప్రయత్నాలను నిర్వహించాలని చూస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం మతాలు, కులాలు ప్రాంతాలుగా ప్రజలను విభజించి మత కలహాలను రెచ్చగొట్టాలని చూస్తుందన్నారు.మతోన్మాద పార్టీకి వ్యతిరేకంగా కలిసి వచ్చే శక్తులతో కలిసి పోరాటాలు నిర్వహిస్తామని, భవిష్యత్తులో ఇట్లాంటి వారిపై ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని వాటి అమలు సాధనకు ప్రజా సమీకరణ ద్వారా ఉద్యమాల నిర్వహిస్తామని, తెలంగాణ రాష్ట్రంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పోడు భూముల సమస్య, దళితులకు 3 ఎకరాల భూమి, ఇలా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నిర్వహించటం కోసం ప్రజల తరఫున సిపిఎం పార్టీ, సిపిఎం పార్టీ అనుబంధ సంఘాలు ఎప్పుడు నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందని తెలిపారు.భవిష్యత్తులో ప్రజా సమస్యల సమీకరణ చేసి వాటి సాధన కోసం ప్రజల తరఫున నిరంతరం పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ప్రస్తుతం ప్రజా సమస్యలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తామని ఎన్నికల వచ్చినప్పుడు మాత్రమే ఎన్నికల గురించి, కలిసొచ్చే రాజకీయ పార్టీలతో పొత్తుల గురించి ఆలోచిస్తామన్నారు. ప్రస్తుతం సిపిఎం పార్టీ ఏ పార్టీతోను పొత్తులుగానే సర్దుబాట్లు గాని లేవని, ప్రస్తుతం ప్రజా సమస్యలు వాటి సాధనకై పోరాటాలు మాత్రమే నిర్వహించాలని కార్యకర్తలకు తెలిపారు.ఈ సమావేశంలో మండల కార్యదర్శి మందా సైదులు పట్టణ కమిటీ సభ్యులు పడకంటి మురళి, తెలపోలు రాధాకృష్ణ, ఫాతిమా బేగం, దోర్నాల విజయ్, అనుముల భాస్కరరావు, పాటిబండ్ల వెంకట్రావు, పల్లి కంటి విల్సన్, జడ్చర్ల జగన్మోహన్రావు, మండల కమిటీ సభ్యులు మద్దాల ప్రభాకర్, ఓట్ల శంకర్రావు, పట్టణ మండల కమిటీ సభ్యులు పార్టీ సభ్యులు ప్రజాసంఘాల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ పట్టణ జనరల్ బాడీ సమావేశం



మధిర జనవరి 22 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడుస్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు సిపిఎం మధిర మండల పట్టణ జనరల్ బాడీ సమావేశం పట్టణ కార్యదర్శి మండవ పనింద్ర కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ప్రజలు మతోన్మాద రాజకీయాలను ప్రజలను చీల్చే రాజకీయాలను సహించరని ప్రజల ఐక్యతను దేశ అభివృద్ధిని ఆకాంక్షించే చైతన్యవంతమైన పోరాటాలు నడిచిన వీర తెలంగాణ గడ్డపై ప్రజలను చీల్చే కుట్రలు సాగనివ్వమని అన్నారు. ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. దేశంలో రైతులు కూలీలు కార్మికులు మహిళలు ప్రతి ఒక్కరూ తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో పూరకపోయారని కార్పొరేట్ కంపెనీల యాజమాన్యాలు మాత్రమే లక్షల కోట్లు గడిస్తున్నారని ఇట్టి విషయాలను ప్రజలోకి తీసుకెళ్లి మరిన్ని ఉద్యమాలు చేసేందుకు సిపిఎం శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లాలో కమ్యూనిస్టులకు పూర్వ వైభవం రావడం ఖాయం అన్నారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిపిఎం మధిర మండల కార్యదర్శి మంద సైదులు. నాయకులు పడకంటి మురళి తేలపోలు రాధాకృష్ణ మద్దాల ప్రభాకర్ ఓట్ల శంకర్రావు నాయుడు శ్రీరాములు షేక్ బేగం మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు

## హుస్సేన్ సాగర్ సమీపంలో నిర్మిస్తున్న అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులను పరిశీలించిన ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్...



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్ కి సమీపంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 125 అడుగుల అంబెద్కర్ విగ్రహ ప్రతిష్టాపన పనులను తెలంగాణ రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .ఆరెపల్లి రాజేందర్ ,ప్రొఫెసర్ ఆనంద్ కిషోర్ కోలా ఎన్ ఐ టి వరంగల్,ప్రొఫెసర్ లు ఆంజనేయులు,లక్ష మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే ఏ రంగంలోనైనా అద్భుత విజయాలు: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): చిత్తశుద్ధితో ప్రయత్నిస్తే ఏ రంగంలోనైనా అద్భుత విజయాలను సాధించవచ్చునని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ లోని దస పల్ల హోటల్లో ఆర్ వి ఆర్ ప్రో సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీవితంలోనే కీలక ఘట్టమైన వివాహ వేడుకను అద్భుతంగా చిత్రీకరించి తీపి గుర్తుగా తీర్చిదిద్దుతున్న ఆర్ వి ఆర్ సంస్థ నిర్వాహకురాలు కృష్ణప్రియ ఎంతో మందికి ఆదర్శమని అన్నారు. విదేశంలో మంచి ఉద్యోగాన్ని వదులుకొని స్వదేశానికి వచ్చి ప్రత్యక్షంగా పరోక్షంగా 400 మందికి పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రారంభించిన సంస్థకు భర్త, అత్తింటి వారి సహకారం, నిపుణులైన ఉద్యోగుల చేయుత అందించడంతో ఎంతో మందికి తమ సేవలను అందిస్తున్నట్లు కృష్ణప్రియ తెలిపారు. అనంతరం సంస్థలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను కిషన్ రెడ్డి సన్మానించి మెమొంటోలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ వి ఆర్ చౌదరి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోదారులపై మోపుతున్న ఏసిడిలను రద్దు చేయాలి: సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు



బోనకల్: ప్రజలపై మోపుతున్న అడిషినల్ కనజంషన్ డిపాజిట్ ఛార్జీలు (ఏసిడి)లను రద్దు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదివారం సిపిఐ మండల కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోడ్ డెవలప్మెంట్ పేరిట గత ఏడాది డబుల్, త్రిబుల్ బిల్లులు వసూలు చేశారన్నారు. ప్రతి నెల రూ.500 వచ్చే బిల్లు ఏసిడిల పేరిట రూ.1500, రూ.2 వేలు బిల్లులు వచ్చాయన్నారు. సామాన్యులు వీటిని చెల్లించడం కోసం అప్పులు చేసే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇష్టానుసారంగా బిల్లులు వేయడం, అంతా లెక్క ప్రకారమే జరిగిందని బిల్లు కట్టకపోతే కరెంటు కట్ చేస్తామంటూ హెచ్చరికలు చేసే విద్యుత్ శాఖ ఇప్పుడు ఎసిడిపేరిట ముక్కు పిండి వసూలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఈ ఏసిడి ఛార్జీలపై దృష్టిసారించి వినియోగదారునిపై భారాలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, ఏఐటియూసి మండల నాయకులు సాధనపల్లి అమర్నాధ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి భారీ చేరికలు



చేవెళ్ల: (ప్రజాపాలన) చేవెళ్ల మండలం ఆలూరు గ్రామం నుంచి బిఆర్ఎస్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బిజెపిలోకి భారీ చేరికలు లిబిజెపి మండల నాయకుల సమక్షంలో బిజెపి పార్టీలో బి.ఆర్.ఎస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ యువకులు భారీగా బిజెపిలోకి చేరికలు.వీరికి లిబిజెపి మండల అధ్యక్షుడు పాండురంగారెడ్డిలి కండువ కప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.అనంతరం గ్రామ యువకులు మాట్లాడుతూ: నరేంద్ర మోడీ సంక్షేమ పథకాల ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు. మండల నాయకులు. మోర్చ నాయకులు.కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కన్నడ సినిమాలు దున్నేయడం ఖాయమే?




కన్నడ సినీ పరిశ్రమ ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. కన్నడ సినీ పరిశ్రమ కేజీఎఫ్ ఎంట్రీతో ఒక్కసారిగా దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. కేజీఎఫ్ సినిమా సూపర్ హిట్ అయిన నేపథ్యంలో ఆ తర్వాత కన్నడలో సూపర్ హిట్ గా నిలుస్తున్న సినిమాలను ఇతర భాషల్లో డబ్ చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అంతేకాక కొంతమంది కన్నడ సినిమాలనే పాన్ ఇండియా సినిమాలుగా రిలీజ్ చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర హీరోగా రెండు సినిమాలు పాన్ ఇండియా లెవెల్లో తెరకెక్కుతున్నాయి. కబ్జా అనే సినిమాలో ఉపేంద్రతో పాటు కిచ్చా సుదీప్ కూడా నటిస్తుంటే... మరో సినిమాలో ఉపేంద్ర ఒక్కడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఇక అర్జున్ సర్జా మేనల్లుడు దుర్వాసన అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నాడు. అదేవిధంగా హాంబలే ఫిలిమ్స్ శ్రీమురళీ హీరోగా భగీర అనే సినిమా చేస్తోంది. ఇలా వరుస ఆసక్తికరమైన ప్రాజెక్టులను ఇప్పుడు కన్నడ సినీ పరిశ్రమ వారు కూడా తెరకెక్కిస్తున్నారు. గత ఏడాది విడుదలైన చార్లీ 777 కాంతారా వంటి సినిమాలు ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాయి. ఇప్పుడు కన్నడ దర్శకులు మేకర్స్ లైన్లో పెట్టిన ఈ సినిమాలను చూస్తుంటే కచ్చితంగా కన్నడ సినీ పరిశ్రమ ఈ ఏడాది కూడా మంచి హిట్లు అందుకుని దేశవ్యాప్తంగానే కాదు... ప్రపంచ వ్యాప్తంగా కూడా మంచి గ్రాస్ దక్కించుకునే అవకాశాలు అయితే కనిపిస్తున్నాయి. కన్నడ దర్శకుడు ప్రశాంత్ నీల్.. సలార్ సినిమా చేస్తుంటే... పృథ్వీరాజ్ హీరోగా హెంబలే ఫిలిం సంస్థ మరో సినిమా కూడా చేస్తోంది. ఇవన్నీ చూస్తుంటే కచ్చితంగా కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చే సినిమాలు సూపర్ హిట్లుగా నిలిచే అవకాశాలున్నాయి. ఒకప్పుడు కన్నడ సినీ పరిశ్రమ మీద పెద్ద ఆసక్తి ఉండేది కాదు. కానీ ఇప్పుడు కన్నడ సినీ పరిశ్రమ మీద కూడా అందరూ దృష్టి పెడుతున్నారు.

# రామ్ చరణ్ తో కలిసి థియేటర్ కు షారుక్?



చాలా కాలం పాటు సినిమాలకు దూరంగా ఉన్న షారుక్ ఖాన్ మధ్యలో కొన్ని సినిమాలలో అతిథి పాత్రలు చేశారు. కానీ హీరోగా పూర్తిస్థాయి సినిమా మాత్రం చేయలేదు. ఆయన హీరోగా నటిస్తున్న తాజా చిత్రం పఠాన్ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సర్వం సిద్ధమైంది. హిందీ సహా తమిళ తెలుగు భాషల్లో ఈ సినిమా జనవరి 25వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున విడుదలవుతోంది. ఈ సినిమాలో షారుఖ్ ఖాన్ సరసన దీపికా పదుకొనే హీరోయిన్ గా నటిస్తుండగా... జాన్ అబ్రహం అనే మరో బాలీవుడ్ హీరో కీలకపాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా హిందీ తెలుగు తమిళ భాషల్లో విడుదలవుతున్న నేపథ్యంలో షారుక్ ఖాన్ ఒక ట్విట్టర్ చాట్ సెషన్ నిర్వహించాడు. ఈ సందర్భంగా సినిమా విడుదలవుతున్న రోజు తెలుగు రాష్ట్రాలలో ఏదైనా థియేటర్ను సందర్శించే అవకాశం ఉందా అని అడిగితే షారుక్ ఖాన్ దానికి ఆసక్తికరంగా సమాధానం ఇచ్చారు. వాటిలో రాంచరణ్ కనుక నన్ను ఏదైనా థియేటర్ కి తీసుకువెళ్తే అప్పుడు నేను థియేటర్లను సందర్శిస్తానని పేర్కొన్నారు. దీంతో ఇప్పుడు అభిమానులందరూ రామ్ చరణ్ ఎలాంటి సమాధానం ఇస్తారు అని ఆసక్తికరమైన ఎదురుచూస్తున్నారు.

# రెండు రోజుల్లో వంద కోట్లు దాటనున్న పఠాన్?



షారుఖ్ ఖాన్ హీరోగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన పఠాన్ మూవీ ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకి వస్తుంది. సుమారు 4 ఏళ్ళ తర్వాత షారుక్ నుంచి రాబోతున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొని ఉన్నాయి. ఓ వైపు నెగిటివ్ ప్రచారం నడుస్తున్నా కూడా ఈ సినిమా చూడటానికి ప్రేక్షకులు అడ్వాన్స్ బుకింగ్ తో రికార్డు సృష్టిస్తున్నారు. ఇప్పటికే మొదటి వారం రోజులకి సంబందించిన అడ్వాన్స్ బుకింగ్స్ ముంబైలో చాలా థియేటర్స్ లో అయిపోయినట్లు తెలుస్తుంది. యూఎస్ లో కూడా ఈ సినిమాపై భారీ అంచనాలు క్రియేట్ అయ్యి ఉన్నాయి. అడ్వాన్స్ బుకింగ్ ద్వారానే ఈ సినిమా రికార్డు స్థాయిలో కలెక్షన్స్ ని అప్పుడే రాబట్టింది అని తెలుస్తుంది. ఈ అడ్వాన్స్ బుకింగ్ ల ద్వారా సుమారు 20 కోట్లకి పైగానే మొదటి రోజు కలెక్షన్స్ వచ్చాయనేది అంచనా. ఇదిలా ఉంటే షారుక్ ఖాన్ సినిమా చూడటానికి ఇండియన్ వైజ్ గా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. హై వోల్టేజ్ కంటెంట్ కావడంతో పాటు యాక్షన్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ గా ఉండటంతో ట్రైలర్ తోనే సినిమా భారీ హైప్ క్రియేట్ అయ్యింది. ఈ నేపథ్యంలో అడ్వాన్స్ బుకింగ్స్ గట్టిగా జరుగుతున్నాయి. ఇదిలా ఉంటే ఈ సినిమా మొదటి రోజు 40 నుంచి 45 కోట్ల నెట్ రాబట్టే ఛాన్స్ ఉందని అంచనా వేస్తున్నారు. అలాగే రెండో రోజు కూడా 50 నుంచి 52 కోట్ల వరకు నెట్ కలెక్ట్ చేసే ఛాన్స్ ఉందని భావిస్తున్నారు. అలాగే రెండు రోజుల్లో వంద కోట్ల గ్రాస్ ని పఠాన్ మూవీ చేరుకుంటుంది అని ట్రెండ్ పండితులు విశ్లేషిస్తున్నారు. పాజిటివ్ టాక్ వస్తే మొదటి ఐదు రోజుల్లో 180 నుంచి 200 కోట్ల వరకు ఈ మూవీ కలెక్ట్ చేసే ఛాన్స్ ఉందనే టాక్ బిటౌన్ లో వినిపిస్తుంది. కచ్చితంగా బాలీవుడ్ ఇండస్ట్రీకి పఠాన్ తో మంచి రోజులు వస్తాయనే అందరూ భావిస్తున్నారు. రీసెంట్ గా ప్రధాని మోడీ సైతం సినిమాలని అడ్డుకునే ప్రయత్నం రాజకీయ నాయకులు గాని పార్టీ కార్యకర్తలు గాని చేయవద్దని పిలుపునిచ్చారు. ఆ తరువాత పఠాన్ కి ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన పూర్తిగా మారినట్లు కనిపిస్తుంది. ఈ నేపథ్యంలోనే పఠాన్ సినిమాతో మళ్ళీ బాలీవుడ్ బ్యాక్ టూ ఫామ్ అని అందరూ అంచనా వేస్తున్నారు. ఇక ఈ సినిమాలో దీపికా పదుకునే జాన్ అబ్రహం లాంటి స్టార్స్ నటిస్తూ ఉండగా పాన్ ఇండియా రేంజ్ లో ప్రేక్షకుల ముందుకి వస్తుంది. మరి ట్రెండ్ పండితుల అంచనాలు అందుకునే విధంగా పఠాన్ మూవీ కలెక్షన్స్ ఉంటాయా లేదా అనేది తెలియాలంటే మరో మూడు రోజులు వేచి చూడాలి.

# పవన్ తో గోపీచంద్ మలినేని సినిమా.. ఇప్పట్లో లేనట్లేనా!



సంక్రాంతికి విడుదలైన వీరసింహారెడ్డి ఎంత బ్లాక్ బస్టర్ అయిందో చెప్పనక్కర్లేదు. ఈ సినిమాను గోపీచంద్ మలినేని తెరకెక్కించారు. ఇందులో బాలకృష్ణ యాక్టింగ్ కు ఫ్యాన్స్ మొత్తం ఫిదా అయ్యారు . బాలకృష్ణకు జోడిగా హనీ రోజ్ శృతిహాసన్ నటించారు. ఇక ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్ సంస్థ నిర్మించింది. ఈ చిత్రం బాక్స్ ఆఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు 120 కోట్లకు పైగా వసూళ్లను సాధించినట్లు తెలుస్తోంది. తాజా విషయం ఏమిటంటే గోపీచంద్ మలినేని నెక్స్ట్ సినిమా ఎవరితో చేయబోతున్నారన్నది ఆసక్తిగా మారింది. ఈ నేపథ్యంలోనే ఒక విషయం బయటకు వచ్చింది. ఆయన నెక్స్ట్ ఫిలిం పవన్ కళ్యాణ్ తో చేస్తున్నారనే వార్తలు అయితే బయటకు వచ్చాయి. తాజాగా దీనిపై గోపీచంద్ కూడా క్లారిటీ ఇచ్చారు. పవన్ తో సినిమా చేయడంపై ఆయన స్పందించారు. పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాల్సి ఉందని చెప్పుకొచ్చారు. తనకిష్టమైన వారు ఇద్దరు ఉన్నారని.. అందులో ఒకరు బాలయ్య రెండు పవన్ కళ్యాణ్ అని చెప్పారు. పవన్ కళ్యాణ్ తో సినిమా చేయాకంటే తనకి ఇంకా టైం పడుతుందని వెల్లడించారు. అయితే ఆయనతో చేసే సినిమా ఎలా ఉంటుందని ప్రశ్నకి ఈ డైరెక్టర్ సమాధానం ఇచ్చారు. పవన్ మార్క్ ఫన్ ఉంటూనే మాస్ యాక్షన్ మూవీగా తీస్తానంటూ వెల్లడించారు. అటు మాస్.. ఇటు క్లాసు మిక్స్ చేసి తీస్తాను అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ చాలా బిజీగా ఉన్నారు. ఆయన చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. క్రిష్ దర్శకత్వంలో హరిహర వీరమల్లు పూర్తి చేయాల్సి ఉంది. దీంతోపాటు హరిశంకర్ తో భగత్ సింగ్ చేయనున్నారు. అలాగే సుజిత్ తో ఒక సినిమా చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. సుజిత్ రన్ రాజా రన్ మూవీతో ఫామ్ లోకి వచ్చాడు. ఆ తర్వాత ప్రభాస్ తో సాహూ సినిమా తీశాడు. ఈ సినిమాలు పూర్తి చేయాల్సి ఉండగా... గోపీచంద్ పవన్ మూవీ ఇప్పట్లో పట్టలెక్కే అవకాశం లేదనే చెప్పాలి. అందులోను ఏపీ ఎలక్షన్లో పవన్ కళ్యాణ్ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఇవన్నీ పూర్తవ్వాలంటే ఇంకా రెండేళ్ల పడుతుందని చెప్పవచ్చు. అప్పటిదాకా వీరికి కాంబినేషన్లో సినిమా వస్తుందని నమ్మకం అయితే లేదు.

# పరుగు హీరోయిన్ ఇప్పుడు ఏం చేస్తుందో తెలుసా?



అల్లు అర్జున్ కెరీర్లో బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచిన చిత్రాల్లో పరుగు మూవీ ఒకటి. లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా బాగా కనెక్ట్ అయింది. ప్రేమించి పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకోవడం అనేది ఈ జనరేషన్ లో చాలా కామన్ అయిపోయింది. అయితే ప్రేమించి లేచిపోయి పెళ్లి చేసుకోవడం చాలా చిన్న విషయం కావచ్చు. కానీ దాని వెనుక ఒక కుటుంబం వేదన ఉంటుంది. తల్లిదండ్రులు జీవితకాలం అవమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇవన్నీ తెలుసుకోకుండా ప్రతి అమ్మాయి ప్రేమించిన వాడితో కుటుంబాన్ని వదిలి వెళ్లిపోవడానికి రెడీ అయిపోతుంది. అయితే తల్లిదండ్రులు ఎన్ని అవమానాలు భరించిన కూడా పిల్లల ప్రేమను మాత్రం ఏమీ అనలేరు అనే పాయింట్ తో పరుగు సినిమాని బొమ్మరిల్లు భాస్కర్ తెరకెక్కించారు. దిల్ రాజు ప్రొడక్షన్లో ఈ సినిమా వచ్చింది. యావరేజ్ టాక్ తో మొదలైన సినిమా బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకుంది. ఈ మూవీలో అల్లు అర్జున్ జోడిగా షీలా అనే హీరోయిన్ నటించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా తర్వాత కూడా ఆమె అదుర్స్ మూవీలో ఎన్టీఆర్ కి జోడిగా నటించింది. తర్వాత హీరో రామ్ తో మస్కా సినిమా చేసింది. కన్నడంలో కొన్ని సినిమాలలో నటించింది. అయితే కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ రాకపోవడంతో తర్వాత బ్యూటీ సినిమాలకు స్వస్తి చెప్పింది. తెలుగులో పాటు కన్నడ మలయాళం తమిళ్ హిందీ సినిమాల్లో కూడా నటించింది. అయితే కమర్షియల్ గా సక్సెస్ కాకపోవడంతో ఆంధ్రకు చెందిన వ్యాపారవేత్త సంతోష్ రెడ్డిని పెళ్లి చేసుకొని వివాహ జీవితంలోకి అడుగు పెట్టింది. ప్రస్తుతం భర్తతో పాటు వ్యాపారంలో భాగస్వామ్యంగా ఉంటూ వ్యాపారవేత్తగా రాణించే ప్రయత్నం చేస్తుంది. ఆమె చివరిగా 2018లో రామ్ హీరోగా తరికెక్కిన హైపర్ మూవీలో కనిపించింది. మొత్తానికి స్టార్ హీరోల పక్కన నటించిన కూడా కమర్షియల్ హీరోయిన్ గా సక్సెస్ కాలేక కెరియర్ ముగించిన హీరోయిన్స్ జాబితాలో షీలా కూడా ఈ విధంగా చేరిపోయింది

# మన మంగళం శ్రీను అక్కడ ఫుల్ బిజీ అయ్యాడే!

కమెడియన్ గా సుదీర్ఘ కాలం కెరీర్ కొనసాగించి ఆ తర్వాత అందాల రాముడు సినిమాతో హీరోగా ఎంట్రీ ఇచ్చిన సునీల్ కెరీర్ టర్న్ ల మీద టర్న్ లు అన్నట్లుగా సాగుతోంది. హీరోగా ఆశించిన స్థాయిలో సక్సెస్ లు దక్కక పోవడంతో ఆ మధ్య మళ్లీ కమెడియన్ గా కెరీర్ లో బిజీ అవ్వాలని భావించాడు. ఇన్నాళ్లు కమెడియన్ గా.. కామెడీ హీరోగా సునీల్ ను చూసిన జనాలకు పుష్ప లో మంగళం శ్రీను పాత్రలో విభిన్నంగా సునీల్ ను చూపించడం జరిగింది. అంతకు ముందు సునీల్ ను కొన్ని సీరియస్ పాత్రల్లో చూశాం కానీ మంగళం శ్రీను పాత్రకు జనాలు బాగా కనెక్ట్ అవ్వడం జరిగింది. దాంతో ఇప్పుడు సునీల్ ను జనాలు ఆ పాత్రల్లో ఎక్కువ చూసే ఆసక్తి కనబర్చుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఇప్పటికే సూపర్ స్టార్ రజినీకాంత్ తాజా చిత్రం జైలర్ లో కీలక పాత్రలో నటించే అవకాశం ను సునీల్ దక్కించుకున్నాడు. అంతే కాకుండా మరో తమిళ సినిమా లో కూడా సునీల్ కీలక పాత్రలో అదే డార్క్ షేడ్ లో కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. విశాల్ మార్క్ ఆంటోనీ సినిమాలో సునీల్ కీలక పాత్రలో కనిపించబోతున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు స్పెషల్ గా పోస్టర్ ను విడుదల చేసి ప్రకటించారు. సునీల్ పాత్ర ను పరిచయం చేస్తూ పోస్టర్ ను విడుదల చేశారు అంటే మార్క్ ఆంటోనీ లో సునీల్ పాత్ర ఎంత కీలకంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ఒక వైపు తెలుగు లో కమెడియన్ గా.. సీరియస్ పాత్రల్లో నటిస్తూనే మరో వైపు తమిళంలో వరుసగా సినిమాల్లో నటించడం విశేషం. ప్రస్తుతం తమిళంలో సునీల్ నటిస్తున్న నాలుగు అయిదు సినిమాలు షూటింగ్ దశలో ఉన్నాయి. ఈ ఏడాదిలోనే సునీల్ తమిళ సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్యూ కట్టబోతున్నాయి.





స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989